# ప్రజా తపన

prajathapana.com

News that matters




వేదాంత దృక్పథంలో పాపమనేదే లేదు, పొరపాట్లు మాత్రమే ఉన్నాయి. మీరు పాపాత్ములని ఎందుకూ పనికి రారనీ వారిని అనడమే వేదాంతం దృష్టిలో పెద్ద పొరపాటు.

- స్వామి వివేకానంద


సంపుటి :01 సంచిక: 21 బుధవారం 01 మార్చి 2023 మిరియాల. మంజునాథ ఆధ్వర్యంలో పేజీలు :08 ధర :05/-


# చార్‌ధామ్ దర్శనం

**దెహ్రాడూన్ :**

ఉత్తరాఖండ్‌లోని చార్‌ధామ్ యాత్రలో ఇప్పుడు వీఐపీ దర్శనానికి ఛార్జ్ విధించనున్నారు. ఇందుకోసం బద్రీ-కేదార్ ఆలయ కమిటీ సన్నాహాలు పూర్తి చేసింది. ప్రత్యేకంగా బద్రీనాథ్ ధామ్, కేదార్ నాథ్ ధామ్ లలో ఏర్పాట్లు చేస్తున్నారు. సమాచారం ప్రకారం, రుసుము రూ. 500 నుండి రూ. 1000 వరకు ఉంటుందని తెలిసింది. ఎందుకంటే దేశంలోని ప్రతిష్టాత్మక ఆలయాలను అధ్యయనం చేసిన తర్వాత వచ్చిన ఆలయ కమిటీ బృందం ఆధారంగా ఈ విధానం అమలు చేయబడుతుంది. దీనితో పాటు ఇతర నిబంధనలను కూడా అమలు చేయనున్నారు. చార్‌ధామ్ యాత్ర ఏప్రిల్ 22 నుండి ఉత్తరాఖండ్‌లో ప్రారంభమవుతుంది. ఈసారి కూడా యాత్రకు పెద్ద సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉంది. ఎందుకంటే కేవలం 6 రోజుల్లోనే దాదాపు 1.5 లక్షల మంది భక్తులు ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. ఈ ప్రాతిపదికన చూస్తే, ఈ సంఖ్య గత సంవత్సరం కంటే చాలా ఎక్కువగా ఉండనుంది. ఎందుకంటే గతేడాది చార్‌ధామ్ యాత్రకు దాదాపు 47 లక్షల మంది యాత్రికులు వచ్చారు. అందుకే ఈసారి జర్నీలో పలు రూల్స్



మార్చేందుకు సన్నాహాలు చేస్తున్నారు. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో వీఐపీలు దర్శనానికి వస్తుండటంతో వీఐపీ దర్శనం కోసం ప్రత్యేకంగా ఫీజులు వసూలు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. దర్శనం అయ్యాక నేరుగా వెళ్లిపోతారు. ఇలాంటి పరిస్థితుల్లో సామాన్య భక్తులు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోంది. అందుకే యాత్రలో వీఐపీ ఫీజు వసూలు చేసేందుకు బద్రీ కేదార్ కమిటీ ఏర్పాట్లు చేస్తోంది. వీఐపీ దర్శనానికి 500 నుంచి 1000 రూపాయలు చెల్లించాల్సి ఉంటుంది. ఇటీవల బద్రీ కేదార్ ఆలయ కమిటీకి చెందిన 4 బృందాలు తిరుపతి వెంకటేశ్వర్లు, వైష్ణోదేవి, సోమేశ్వరాలయం, మహాకాళేశ్వరాలయం ఏర్పాట్లపై అధ్యయనం చేసి తిరిగి వచ్చారు.

(మిగతా 2లో)

# డిజిటల్ విప్లవం ఫలితాలు ప్రజలందరికీ

## ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ

**న్యూఢిల్లీ :**

విద్య, వైద్యం, వ్యవసాయం వంటి అనేక రంగాల్లో 5జీ, కృత్రిమ మేధాశక్తి వంటి టెక్నాలజీల వల్ల పెను మార్పులు వస్తాయని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చెప్పారు. సామాన్యులు ఎదుర్కొంటున్న సమస్యల్లో కృత్రిమ మేధాశక్తి తో పరిష్కరించగలిగిన 10 సమస్యలను గుర్తించాలని పిలుపునిచ్చారు. 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా ఎదగాలనే లక్ష్యాన్ని సాధించడానికి టెక్నాలజీ దోహదపడుతుందన్నారు. డిజిటల్ విప్లవం ఫలితాలు ప్రజలందరికీ చేరేవిధంగా చేయడం కోసం ఆధునిక డిజిటల్ మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. బడ్జెట్ ప్రవేశపెట్టిన తర్వాత "సామర్థ్యాన్ని వెలికి తీయడం : టెక్నాలజీని ఉపయోగించుకుంటూ సులువుగా జీవించడం" అనే శీర్షికతో జరిగిన వెబినార్‌లో మోదీ మాట్లాడారు. డిజిటల్ విప్లవం ఫలితాలు ప్రజలందరికీ చేరేవిధంగా చేయడం కోసం ఆధునిక డిజిటల్ మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. చిన్న తరహా వ్యాపార సంస్థలు నిబంధనలను పాటించడం కోసం చేయవలసిన ఖర్చులను తన ప్రభుత్వం తగ్గించాలనుకుంటోందని తెలిపారు. తొలగించదగిన అనవసరమైన ఖర్చుల జాబితాను తయారు చేయాలని పారిశ్రామిక రంగాన్ని



కోరారు. తన ప్రభుత్వం ఇప్పటి వరకు 40,000 కాంప్లియెన్స్ కాస్ట్‌లను తొలగించిందని చెప్పారు. విద్య, వైద్యం, వ్యవసాయం వంటి అనేక రంగాల్లో 5జీ, కృత్రిమ మేధాశక్తి వంటి టెక్నాలజీల వల్ల పెను మార్పులు వస్తాయన్నారు. ప్రజల జీవితాల్లో నాణ్యమైన మేలు రకపు మార్పులను తీసుకొచ్చే విధంగా టెక్నాలజీని వినియోగిస్తున్నట్లు తెలిపారు. పన్ను విధింపు, చెల్లింపు, మదింపు విధానాలను సంస్కరించినట్లు తెలిపారు. వ్యక్తులు సుదూరంగా ఉంటూ, ప్రత్యక్షంగా హాజరవ్వాల్సిన అవసరం లేకుండా పని చేసేలా దీనిని తీర్చిదిద్దినట్లు తెలిపారు. పన్ను చెల్లింపుదారులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడానికి ఈ విధానాలు ఉపయోగపడతాయన్నారు. ఒక దేశం-ఒకే రేషన్ పథకానికి కూడా ప్రాతిపదిక టెక్నాలజీయేనని చెప్పారు. ప్రత్యక్ష పన్నుల సంస్కరణల్లో భాగంగా అమల్లోకి తీసుకొచ్చిన ఫేస్‌లెస్ అసెస్‌మెంట్ స్కీమ్ గురించి మోదీ ప్రస్తావించారు. సమర్థత, పారదర్శకత, జవాబుదారీతనం ఆధారంగా ఈ విధానాన్ని ప్రభుత్వం అమలు చేస్తోంది.



## 2023 అసెంబ్లీ ఎన్నికలే చిట్టచివరి ఎన్నికలు

**బెంగళూరు:**

కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల వేడి క్రమంగా పెరుగుతోంది. ప్రధాన పార్టీలన్నీ ఎన్నికల ప్రకటనకు ముందే ప్రచారానికి దిగుతుండగా, జనతాదళ్ (సెక్యులర్) నేత, మాజీ ముఖ్యమంత్రి హెచ్‌డీ కుమారస్వామి సంచలన ప్రకటన చేశారు. 2023 అసెంబ్లీ ఎన్నికలే తాను పోటే చేసే చిట్టచివరి ఎన్నికలని, 2028లో తాను పోటీ చేయనని తెలిపారు. పంచరత్న ప్రచారంలో భాగంగా చెన్నెపట్నలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో కుమారస్వామి మాట్లాడుతూ, తాను పోటీకి దూరమైనప్పటికీ రాజకీయాల్లో చురుకుగా ఉంటానని చెప్పారు."2028 అసెంబ్లీ ఎన్నికల్లో నేను పోటీ చేసేది లేదు. రాజకీయాలతో బాగా అలసి పోయాను. విశ్రాంతి అవసరం. అయినప్పటికీ,

(మిగతా 2లో)

# 175 నియోజకవర్గాల్లో గెలిచే దమ్ముందా

**గుంటూరు:**

వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్‌లోని 175 నియోజకవర్గాల్లో గెలవడమే తన లక్ష్యమని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్నారు. చంద్రబాబుకు, పవన్ కల్యాణ్‌కు అన్ని నియోజకవర్గాల్లో గెలిచే దమ్ము ఉందా అని ప్రశ్నించారు. అసలు వారు 175 సీట్లలో పోటీ చేయగలరా అని సవాలు విసిరారు. తాము ప్రజలకు మంచి చేశాం కాబట్టే మళ్లీ గెలుస్తామన్న నమ్మకం ఉందని సీఎం జగన్ ధీమా వ్యక్తం చేశారు. ఏపీలో వరుసగా నాలుగో ఏడాది వైఎస్ఆర్ రైతు భరోసా నిధులను సీఎం జగన్ బటన్ నొక్కి లబ్ధిదారుల ఖాతాల్లోకి విడుదల చేశారు. ఈ ఏడాది మూడో విడతగా 51.12 లక్షల మందికి రూ.1,090.76 కోట్ల నిధులను విడుదల చేశారు. మంగళవారం (ఫిబ్రవరి 28) తెనాలి మార్కెట్ యార్డులో జరిగిన కార్యక్రమంలో సీఎం జగన్ మాట్లాడారు. ప్రస్తుతం రాష్ట్రంలో యుద్ధం జరుగుతోంది అన్నారు. ఆ యుద్ధంలో ప్రజలంతా సహకారం అందించాలని కోరారు. గతంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఇదే బడ్జెట్ కానీ.. ఎందుకు ప్రజలకు ఉపయోగకరమైన పథకాలు అందించలేదని ప్రశ్నించారు. ప్రజలకు మంచి చేస్తూ ఉంటే కుట్రలు చేసేందుకు చంద్రబాబు, దత్తపుత్రుడు తోడుదొంగలుగా వస్తున్నారని అన్నారు. అందుకే వచ్చే ఎన్నికల్లో ప్రజలంతా తనకు



సహకారంగా ఉండాలని కోరారు."మన ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు చూసి చంద్రబాబుకు కడుపుమంటగా ఉంది. కడుపు మంటకు, అసూయకు అసలే మందు లేదంటూ చంద్రబాబుకు హితవు పలికారు. రాష్ట్రంలో ఈరోజు యుద్ధం జరుగుతోంది. కరవుతో స్నేహం చేసిన చంద్రబాబుకు, మీ బిడ్డకు మధ్య వచ్చే ఎన్నికల్లో యుద్ధం జరగబోతోంది. ఇంగ్లీష్ మీడియం వద్దన్న చంద్రబాబుకు మీ బిడ్డకు యుద్ధం జరగబోతోంది. రాష్ట్రంలో గజ దొంగల ముఠా ఏర్పడింది. వీళ్లు దోచుకో.. పంచుకో.. తినుకో అనే సూత్రాన్ని పాటిస్తున్నారు. గజదొంగల ముఠాలో భాగంగా దత్తపుత్రుడు కూడా ఉన్నారు. దుష్టచతుష్టయంలో దత్తపుత్రుడు కూడా కలిశాడు. ఇప్పుడు కూడా సేమ్ బడ్జెట్ పెడుతున్నాం, అదే రాష్ట్రం. అయినా చంద్రబాబు ఎందుకు సంక్షేమ పథకాలు అప్పట్లో పెట్టలేదు? ఆ డబ్బులన్నీ ఎవరి జేబుల్లోకి వెళ్లాయి? పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వడానికి వ్యతిరేకం అన్నాడు చంద్రబాబు. మంచి చేశాం, మంచి జరిగిందని అనిపిస్తే మీ బిడ్డకు (జగన్) తోడుగా ఉండండి. మీ ఇంట్లో మంచి జరిగిందో లేదో మీరే చూసుకోండి. మేము ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అన్నీ తీరుస్తున్నాం. చంద్రబాబుకు, దత్తపుత్రుడికి సవాల్ విసురుతున్నాను. 175కి 175 నియోజకవర్గాల్లో పోటీ చేసి గెలిచే ధైర్యం వారికి ఉందా?

(మిగతా 2లో)



# పోలవరం వ్యవహారంలో ఏపీ ప్రభుత్వంపై సుప్రీంకోర్టు ఆగ్రహం

**న్యూ ఢిల్లీ :**

పోలవరం వ్యవహారంలో ఏపీ ప్రభుత్వంపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. పర్యావరణ ఉల్లంఘనలపై విధించిన జరిమానా చెల్లించకపోవడంపై సీరియస్ అయింది. మీ ఇష్టం వచ్చినప్పుడు చెల్లించడానికి పెనాల్టీ ఏమీ దానం కాదని వ్యాఖ్యానించింది. ఆదేశాలు అమలు చేయకుంటే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుందని హెచ్చరించింది. పర్యావరణ ఉల్లంఘలను ధృవీకరిస్తూ రూ.24 కోట్లు జరిమానా విధించాలని గతంలో నిపుణుల కమిటీ సిఫార్సు చేసింది. ఇదిలా ఉంటే ప్రాజెక్టు వ్యయం ఆధారంగా గతంలో రూ. 242 కోట్లు ఎన్జీటి పెనాల్టీ విధించింది. అనంతరం ఎన్జీటి తీర్పును సవాలు చేస్తూ ఏపీ ప్రభుత్వం సుప్రీంలో పిటిషన్ వేసింది. నిపుణుల కమిటీ ధృవీకరించిన జరిమానా రూ.24 కోట్లను చెల్లించాల్సిందేనని 17 అక్టోబర్ 2022న ఏపీ ప్రభుత్వానికి ధర్మాశాసనం ఆదేశాలను జారీచేసింది. ఇక రూ.242 కోట్లు పెనాల్టీ విధించాలా? లేదా? అన్నదానిపై విచారణ కొనసాగిస్తామని కోర్టు తెలిపింది. జరిమానా చెల్లింపుపై రెండు వారాల్లో నివేదిక ఇవ్వాలని న్యాయస్థానం ఆదేశించింది. జరిమానా చెల్లించకపోతే

# చార్‌ధామ్ దర్శనం

(మొదటిపేజీ తరువాయి)

కమిటీ. దీనిపై ప్రజెంటేషన్ కూడా చేశారు. కమిటీ చేసిన అధ్యయనం ఆధారంగా పాలసీని రూపొందిస్తున్నారు. ఇందులో వీఐపీ దర్శనంపై రుసుము వసూలు చేయడంతో పాటు ఆలయాలకు వచ్చే కానుకలను లెక్కించేందుకు ఏర్పాట్లు చేయనున్నారు. దీంతో పాటు మరికొన్ని ఏర్పాట్లపై దృష్టి సారిస్తున్నారు. చార్‌ధామ్ యాత్రలో ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. ముఖ్యంగా బద్రీనాథ్, కేదార్‌నాథ్ ధామ్‌లలో దర్శనం కోసం వీఐపీలు పెద్ద సంఖ్యలో చేరుకుంటారు. వీఐపీలుగా చెప్పుకుని సులువుగా దర్శనం పొందే వారు చాలా మంది ఉన్నారు. వీఐపీ ద్వారం వద్ద నిలబడి ఉన్న పోలీసులు, తీర్థయాత్ర పూజారులు అందరూ ఈ ఏర్పాటును చూసి తమకు నచ్చిన వీఐపీకి దర్శనం ఇస్తారు. కానీ ఈసారి అలా జరగదని, వీఐపీ దర్శనం కోసం 500 నుంచి 1000 రూపాయలు చెల్లించి, దాని బకాయి రశీదును మినహాయించాల్సి ఉంటుందని వర్గాల నుంచి అందుతున్న సమాచారం.

# ఆగని వీధి కుక్కల దాడులు

**హైదరాబాద్ :**

ఏపీ, తెలంగాణలో వీధి కుక్కల దాడులు పెరిగిపోతున్నాయి. ఇటీవల హైదరాబాద్ లో వీధికుక్కల దాడిలో నాలుగేళ్ల చిన్నారి మృతిచెందాడు. తాజాగా నాచారం పోలీస్ స్టేషన్ పరిధిలో మరో వీధి కుక్కల దాడి ఘటన తెరపైకి వచ్చింది. మల్లాపూర్ గ్రీన్ హిల్స్ కాలనీలో ఆడుకుంటున్న బాలుడిపై వీధికుక్కలు దాడికి ప్రయత్నించాయి. అయితే బాలుడు చాకచక్యంగా వీధికుక్కల దాడి నుంచి తప్పించుకున్నారు. ఈ ఘటనలో బాలుడికి స్వల్ప గాయాలయ్యాయి.

## జీహెచ్ఎంసీ చర్యలు

హైదరాబాద్ లో వీధి కుక్కల బెడద నుంచి విముక్తికి జీహెచ్ఎంసీ ప్రతిష్టమైన చర్యలు చేపట్టింది. రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లో కుక్కల దాడి సంఘటనలు దృష్టిలో పెట్టుకొని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చేయాలని అధికారులు మార్గదర్శకాలు జారీచేశారు. రాష్ట్ర మున్సిపల్ శాఖ, జీహెచ్ఎంసీ సంయుక్తంగా కుక్కల బెడద నివారణకు మార్గదర్శకాలను జారీచేశారు. రాష్ట్రంలో కుక్కల బెడదను తగ్గించేందుకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం సూచించింది. జీహెచ్ఎంసీ పరిధిలో జంతు పరిరక్షణకు అనేక చర్యలు చేపడుతున్నారు. నగరంలో జంతు సంరక్షణ కేంద్రాలను ఏర్పాటు చేసి, స్వచ్ఛంద సంస్థల సహకారంతో వాటిని నిర్వహిస్తున్నారు. ఇటీవల పెంపుడు జంతువుల క్రిమిటోరియాలను కూడా ఆరు జోన్లలో ఏర్పాటుకు చర్యలు చేపట్టారు. అంతే కాకుండా.. కుక్కల బర్త్ కంట్రోల్ చేయడానికి, దాంతోపాటు రేబిస్ వ్యాధి నివారణకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగా 30 సర్కిళ్లలో 30 వాహనాలను ఏర్పాటు చేసి స్టెరిలైజేషన్ తో పాటు వ్యాక్సినేషన్ చర్యలు చేపడుతున్నారు. గతంలో కుక్కల గణన సందర్భంగా ఐదు లక్షల 75 వేల కుక్కలు ఉన్నట్లు గుర్తించారు అధికారులు. అందులో 75 నుంచి 80 శాతం వరకు బర్త్ కంట్రోల్ చేశారు. జంతు పరిరక్షణకు జాతీయ యానిమల్ బోర్డ్, సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు.

## విజయవాడలో వీధికుక్కల దాడి

విజయవాడ నగరంలో వీధికుక్కలు స్వైరవిహారం చేశాయి. భవానీపురంలో ఒకే రోజు ముగ్గురు పిల్లలపై వీధికుక్కలు దాడి చేశాయి. కుక్కల దాడిలో నజీర్, చైతన్య, జెస్సికా గాయపడ్డారు. నగరంలో పిచ్చికుక్కలు పెరిగిపోవడంపై స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. మున్సిపల్ కార్పొరేషన్ సిబ్బంది స్పందించి చర్యలు చేపట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## మంచిర్యాలలో పిచ్చికుక్కల స్వైర విహారం

మంచిర్యాల జిల్లాలో పిచ్చి కుక్క స్వైర విహారం చేసింది. ఈ దాడిలో 15 మందికి గాయాలయ్యాయి. మంచిర్యాల జిల్లా మందమర్రి మండలం రామకృష్ణాపూర్ లోని జోన్ 1, జోన్ 2లో రెండు పిచ్చి కుక్కలు స్వైర విహారం చేశాయి. సోమవారం సాయంత్రం నుంచి మంగళవారం ఉదయం వరకు పిచ్చికుక్కల దాడిలో 15 మంది గాయపడ్డారు. కాలనీవాసులు మున్సిపాలిటీ సిబ్బందికి కుక్కల స్వైర విహారం గురించి ఫిర్యాదు చేయగా.. గత రాత్రి నుంచి మున్సిపాలిటీ సిబ్బంది వాటికి పట్టుకోవడానికి ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. కుక్కలు దొరినట్టే దొరికి పారిపోవడంతో మున్సిపాలిటీ సిబ్బందికి ఇబ్బందులు తప్పడం లేదు. ఇప్పటికే ఈ కుక్కల దాడిలో 15 మందికి తీవ్ర గాయాలు అవడంతో కాలనీవాసులు భయభ్రాంతులకు గురవుతున్నారు. తక్షణమే వాటిని పట్టుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. కుక్కల దాడిలో గాయపడ్డ వారిని మెరుగైన వైద్యం అందించడం కోసం మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రి తరలించారు. చిత్తూరు జిల్లాలో ఏనుగుల గుంపు బీభత్సం సృష్టించాయి. పలమనేరు మండలం, కొలమాసనపల్లి పంచాయతీ దిగువ మారుమురు గ్రామ సమీపంలోని పొలాల్లో మంగళవారం అర్ధరాత్రి ఏనుగుల గుంపు స్వైర విహారం చేశాయి. సుమారు 25 ఏనుగులు ఏడుమంది రైతుల పంట పొలాల్లో ప్రవేశించి 10 ఎకరాల మేర పొంట పొలాలను ధ్వంసం చేశాయి. అరటి తోపును ఏనుగుల గుంపు పూర్తిగా ధ్వంసం చేయడంతో రైతులు లబోదిబోమంటున్నారు. ఫారెస్టు అధికారులకు ఎన్ని సార్లు ఫోన్ చేసినా స్పందించలేదని, ఏనుగుల్ని కట్టడి చేసి జరిగిన పంట నష్టానికి ప్రభుత్వం నుంచి పరిహారం కల్పించాలని బాధిత రైతులు కోరుతున్నారు.

# 175 నియోజకవర్గాల్లో గెలిచే దమ్ముందా




(మొదటిపేజీ తరువాయి)

నా దగ్గర ఎల్లో మీడియా లేదు.. అయినా మేం చేసిన మంచి చెప్పుకునే మళ్లీ అధికారంలోకి వస్తాం" అని సీఎం జగన్ అన్నారు. ఈ ఏడాది మూడో విడతగా 51.12 లక్షల మందికి రూ.1,090.76 కోట్లను సీఎం జగన్ జమ చేశారు. వరుసగా నాలుగో ఏడాదిలో కూడా ఇప్పటికే రెండు విడతల్లో రూ.11,500 సాయం అందించారు. మూడో విడతగా ఒక్కొక్కరికి మరో రూ.2 వేల చొప్పున 51.12 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ.1,090.76 కోట్లు వేశారు.

# 20 అయినా.. 20 వేలైనా అంతే.. సార్ తగ్గేదేలే

## జగన్ పై జనసేన పంచ్ లు

**విజయవాడ :**

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తెనాలి పర్యటనపై జనసేన పార్టీ స్పందించింది. జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ మీడియా సమావేశం ఏర్పాటు చేసి, సీఎం తీరును ఎండగట్టారు. తాడేపల్లి నుంచి తెనాలికి జగన్ హెలికాప్టర్‌లో వెళ్లడాన్ని నాదెండ్ల మనోహర్ తప్పుబట్టారు. అంతేకాక, దీనికి సంబంధించి జనసేన పార్టీ ఓ కార్టూన్‌ను కూడా రూపొందించి ట్వీట్ చేసింది. "తగ్గేదేల్యా.. ఇరవై అయినా, ఇరవై వేల కిలో మీటర్లు అయినా సారు నేల మీద పోయేదేల్యా.. జగనంటే సాఫ్ట్ అనుకుంటివా? హార్డ్!!" అని జనసేన పార్టీ ఓ కార్టూన్‌ను ట్వీట్ చేసింది.
ప్రెస్ మీట్‌లో నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ.. వైఎస్ఆర్ సీపీ అధినేత పర్యటన ఉంటే జనసేన నాయకులను ఎందుకు అరెస్టు చేశారని ప్రశ్నించారు. అధికార పార్టీ నాయకులకు, అధికారులకు ఎందుకంత అభద్రతా భావమని అడిగారు. సీఎం జగన్ తెనాలి పర్యటనకు వస్తుంటే జనసేన పార్టీ నాయకులను అరెస్టు చేయడం అప్రజాస్వామికం అని అన్నారు. సీఎం జగన్ వస్తే ప్రతిపక్ష పార్టీ నాయకులను అరెస్టు చేయాలని ఏ చట్టం చెబుతోందని ఆయన నిలదీశారు. ప్రజలన్నా, ప్రశ్నించే ప్రతిపక్షాలన్నా సీఎం జగన్ కు భయం అని,



అందుకే ఆయన తెనాలి పర్యటనకు వస్తుంటే ఆ చుట్టుపక్కల ప్రాంతం అంతా అప్రకటిత కర్ఫ్యూ వాతావరణం సృష్టించారని అన్నారు.
హెలికాప్టర్ లో ప్రయాణం గురించి ఎద్దేవా చేస్తూ.. రోడ్డు మీద వెళ్తే గుంటలు ఉంటాయని హెలికాప్టర్‌లో వెళ్లారని అన్నారు. పాడైపోయిన రోడ్లపై వెళ్లేందుకు సీఎం జగన్ ఇష్టపడకుండా హెలికాప్టర్‌లో వెళు న్నారని అన్నారు. జగన్ తాడేపల్లి ప్యాలెస్ నుంచి తెనాలికి 28 కిలో మీటర్లు మాత్రమే ఉంటుందని అన్నారు. ఈ మాత్రం దూరం కూడా రోడ్డు ప్రయాణం చేయలేరా? అని ప్రశ్నించారు. అంత తక్కువ దూరానికి హెలికాప్టర్‌లో వెళ్లడం ఏంటని, జనం నవ్వుకుంటున్నారని అన్నారు. జనం సొమ్ము మొత్తం సీఎం హెలికాప్టర్ పర్యటనల పాలే అవుతోందని విమర్శించారు. హెలికాప్టర్‌కు పెట్టే డబ్బులతో రోడ్లు బాగవుతాయని, ప్రజల్ని గతుకు రోడ్ల పాలు చేసి సీఎం జగన్ హెలికాప్టర్‌లో తిరుగుతున్నారని ఎద్దేవా చేశారు.

చంద్రబాబు, పవన్ కల్యాణ్ కు సవాల్
వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్‌లోని 175 నియోజకవర్గాల్లో గెలవడమే తన లక్ష్యమని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్నారు. చంద్రబాబుకు, పవన్ కల్యాణ్‌కు అన్ని నియోజకవర్గాల్లో గెలిచే దమ్ము ఉందా అని ప్రశ్నించారు. అసలు వారు 175 సీట్లలో పోటీ చేయగలరా అని సవాలు విసిరారు. తాము ప్రజలకు మంచి చేశాం కాబట్టే మళ్లీ గెలుస్తామన్న నమ్మకం ఉందని సీఎం జగన్ ధీమా వ్యక్తం చేశారు. ఏపీలో వరుసగా నాలుగో ఏడాది వైఎస్ఆర్ రైతు భరోసా నిధులను సీఎం జగన్ బటన్ నొక్కి లబ్ధిదారుల ఖాతాల్లోకి విడుదల చేశారు. ఈ ఏడాది మూడో విడతగా 51.12 లక్షల మందికి రూ.1,090.76 కోట్ల నిధులను విడుదల చేశారు. మంగళవారం (ఫిబ్రవరి 28) తెనాలి మార్కెట్ యార్డులో జరిగిన కార్యక్రమంలో సీఎం జగన్ మాట్లాడారు. ప్రస్తుతం రాష్ట్రంలో యుద్ధం జరుగుతోంది అన్నారు. ఆ యుద్ధంలో ప్రజలంతా సహకారం అందించాలని కోరారు. గతంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఇదే బడ్జెట్ కానీ.. ఎందుకు ప్రజలకు ఉపయోగకరమైన పథకాలు అందించలేదని ప్రశ్నించారు. ప్రజలకు మంచి చేస్తూ ఉంటే కుట్రలు చేసేందుకు చంద్రబాబు, దత్తపుత్రుడు తోడుదొంగలుగా వస్తున్నారని అన్నారు. అందుకే వచ్చే ఎన్నికల్లో ప్రజలంతా తనకు సహకారంగా ఉండాలని కోరారు.

# 2023 అసెంబ్లీ ఎన్నికలే చిట్టచివరి ఎన్నికలు

(మొదటిపేజీ తరువాయి)

యాక్టివ్ పాలిటిక్స్‌కు ఎప్పటికీ దూరం కాను" అని కుమారస్వామి తెలిపారు. చన్నపట్న నుంచి పార్టీ క్యాడర్‌కు టిక్కెట్ ఇచ్చి, అతని విజయానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. 2018 ఎన్నికల్లో రామనగర, చన్నపట్న అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి కుమారస్వామి పోటీ చేశారు.

## పొత్తులుండవు...

2023 అసెంబ్లీ ఎన్నికల్లో ఏ పార్టీతోనూ పొత్తులు ఉండవని కుమారస్వామి స్పష్టం చేశారు. 224 అసెంబ్లీ స్థానాల్లో 123 స్థానాలు గెలుచుకుని సొంతంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# పోలవరం వ్యవహారంలో ఏపీ ప్రభుత్వంపై సుప్రీంకోర్టు ఆగ్రహం

(మొదటిపేజీ తరువాయి)

సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవల్సి ఉంటుందని వార్నింగ్ ఇచ్చింది. పురుషోత్త పట్నం రైతులకు ఆరేళ్లుగా నష్టపరిహారం ఇవ్వడం లేదని పిటిషనర్ల తరపు న్యాయవాది కె. శ్రవణ్ కుమార్ కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. అలాగే జోషీమఠ్ తరహాలో పోలవరం దగ్గర కూడా భూమిపైన చీలికలు వచ్చాయని న్యాయవాది గుర్తుచేశారు. తదుపరి విచారణలో అన్ని విషయాలను పరిశీలిస్తామని న్యాయమూర్తులు సంజీవ్ ఖన్నా, సుందరేశ్‌ల ధర్మాసనం స్పష్టం చేసింది. తదుపరి విచారణ మూడు వారాలకు సుప్రీం వాయిదా వేసింది.

# కొనసాగుతున్న ఫిజికల్ టెస్టులు

**హైదరాబాద్ :**



ఎస్సై, కానిస్టేబుల్ ఉద్యోగాల భర్తీ ప్రక్రియలో దేహదారుఢ్య పరీక్షల నుంచి మినహాయింపు కోసం గర్భిణులు, బాలింతలు రాతపూర్వక అండర్ టేకింగ్ పత్రాన్ని సమర్పిస్తున్నారు .అభ్యర్థులు వెంటనే డీజీపీ కార్యాలయంలోని ఇన్వర్డ్ సెక్షన్‌లో అండర్ టేకింగ్ అందించాలని అధికారులు సూచించారు. వీరికి నేరుగా మెయిన్స్ పరీక్ష రాసేందుకు వీలు కలుగుతుంది. నిర్ణీత గడువులోగా ఈవెంట్స్‌కు హాజరుకావాల్సి ఉంటుంది. అయితే.. పోలీస్‌శాఖలో ఎస్సై, కానిస్టేబుల్ ఉద్యోగాల ప్రాథమిక రాత పరీక్షలో అర్హత సాధించిన గర్భిణులు, బాలింతలకు నేరుగా మెయిన్స్ రాసేందుకు పోలీస్ నియామక బోర్డు అవకాశం కల్పించింది. కోర్టు ఆదేశాల మేరకు 7 మార్కులు కలపడంతో సుమారు 50 వేల మందికిపైగా అభ్యర్థులు ప్రాథమిక రాత పరీక్షలో అర్హత సాధించిన విషయం తెలిసిందే. వారికి ఫిబ్రవరి 15 నుంచి శరీర దారుఢ్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. అయితే 7 మార్కులు కలపడం వల్ల అర్హత సాధించిన వారిలో గర్భిణులు, బాలింతలు కూడా ఉన్నారు. వారికి మినహాయింపుపై స్పందించిన అధికారులు గర్భిణులు, బాలింతలకు నేరుగా మెయిన్స్ రాసేందుకు అవకాశం కల్పించారు. ఈ మేరకు పోలీస్ నియామక బోర్డు చైర్మన్ వీవీ శ్రీనివాసరావు గతంలో నోటిఫికేషన్ జారీ చేశారు. శరీర దారుఢ్య పరీక్షలకు హాజరు కాలేని గర్భిణులు, బాలింతలు ఫిబ్రవరి 28 వరకు రాతపూర్వకంగా అండర్‌టేకింగ్ సమర్పించాలని ఆయన సూచించారు. లక్డీకాపూల్‌లోని పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఉన్న పోలీస్ నియామక బోర్డు అధికారులకు అండర్‌టేకింగ్ సమర్పించాలన్నారు. అండర్ టేకింగ్ ప్రొఫార్మను నియామక బోర్డు వెబ్‌సైట్‌లో పొందుపర్చారు. మెయిన్స్‌లో అర్హత సాధించిన వారు నిర్ణీత గడువులోగా శరీర దారుఢ్య పరీక్షలకు హాజరుకావాల్సి ఉంటుంది.

# సిసోడియా అరెస్ట్ పై సుప్రీంలో విచారణ

**న్యూఢిల్లీ :**

సీబీఐ అరెస్ట్‌ను నిరసిస్తూ సుప్రీం కోర్టుని ఆశ్రయించారు ఢిల్లీ డిప్యూటీ సీఎం మనీశ్ సిసోడియా. ఇప్పటికే విచారణ పూర్తి చేసిన అధికారులు 5 రోజుల కస్టడీలో ఉంచారు. దీన్ని సవాలు చేస్తూ సిసోడియా సుప్రీం కోర్టులో పిటిషన్ వేశారు. అత్యవసర విచారణలో భాగంగా సర్వోన్నత న్యాయస్థానం ఈ పిటిషన్‌ను పరిశీలించనుంది. లిక్కర్ స్కామ్‌లో మనీలాండరింగ్‌కు పాల్పడ్డారంటూ సిసోడియాపై ఆరోపణలు చేస్తోంది అఃఎ. ఇప్పటికే ఆయనను రెండు సార్లు విచారించింది. ఇటీవలే ఆయనను 8.5 గంటల పాటు విచారించిన అధికారులు తరవాత అరెస్ట్ చేశారు. తాము అడిగిన ప్రశ్నలకు సరైన సమాధానాలు ఇవ్వడం లేదని, అందుకే అదుపులోకి తీసుకుంటున్నామని చెప్పారు. ఆ తరవాత కోర్టులోనూ హాజరు పరిచారు. రౌస్ అవెన్యూ కోర్టులో అఃఎ అధికారులు,సిసోడియా తరపున న్యాయవాది తమ తమ వాదనలు వినిపించారు. కచ్చితంగా అవకతవకలు జరిగాయని అఃఎ చెబుతుంటే...అలాంటిదేమీ లేదని సిసోడియా తరపున న్యాయవాది వాదించారు. చివరకు 5 రోజుల కస్టడీకి కోర్టు అనుమతించింది. మార్చి 4వ తేదీ వరకూ కస్టడీలోనే ఉంటారని స్పష్టం చేశారు అధికారులు "సిసోడియా కంప్యూటర్‌లో కొన్ని కీలక ఆధారాలు లభించాయి. కొందరి మంత్రుల నుంచి సిసోడియాకు నోట్‌లు వచ్చాయి. కమిషన్ ఉన్నట్టుండి 5 కోట్ల నుంచి 12 కోట్లకు పెంచేశారు. ఒకవేళ ఈ పాలసీ నిజంగానే పారదర్శకంగా ఉండి ఉంటే కచ్చితంగా అమలు చేసే వాళ్లు. ఎనిటనీ ాజూతితీతిబి అనే కంపెనీ సిసోడియా వల్ల లబ్ధి పొందింది. ఈ కేసులో తప్పకుండా ఫేస్ టు



ఫేస్ ఇంటరాగేషన్ జరిపి తీరాలి. ఆయన ఫోన్‌లు కూడా పదేపదే మార్చారు. ఆధారాలు చెరిపేందుకు ప్రయత్నించారు. 2020 జనవరి నుంచి ఇప్పటి వరకూ సిసోడియా వాడిన ఫోన్‌లను మేం పరిశీలించాలి."అయితే సీబీఐ వాదనల్ని సిసోడియా తరపున వాదించే న్యాయవాది దయన్ కృష్ణన్ కొట్టి పారేశారు. రిమాండ్ అడగడానికి సీబీఐకి కచ్చితమైన కారణమేమీ లేదని అన్నారు. ఓ వ్యక్తి సమాధానం చెప్పనంత మాత్రాన అరెస్ట్ చేయడమేంటని ప్రశ్నించారు. రిమాండ్ పిటిషన్‌ను ఖండించారు. ఫోన్‌లు మార్చడం పెద్ద నేరమేమీ కాదని తేల్చి చెప్పారు.

ప్రజా తపన
prajathapana.com
News that matters

# జూనియర్ చుట్టూ ఏపీ రాజకీయం

**విజయవాడ :**

జూనియర్ ఎన్టీఆర్... ప్రస్తుతం ఈ పేరు చుట్టే ఆంధ్రప్రదేశ్ రాజకీయం నడుస్తోంది?! అందులో టీడీపీని మాత్రం ఓ రేంజ్ లోనే వెంటాడుతూనే ఉంది! ఆ పార్టీ అధినేత చంద్రబాబు ఏ కార్యక్రమంలో పాల్గొన్న... జూనియర్ ఎన్టీఆర్ నినాదాలు మార్మోగుతూన్న సంగతి తెలిసిందే. రామయ్య వస్తావయ్యా అనే ఫ్లెక్సీలు కూడా దర్శనమిస్తున్నాయి. కొన్నిసార్లు అయితే ఏకంగా జూనియర్ ఎన్టీఆర్ సీఎం అనే నినాదాలు కూడా దద్దరిల్లుతూనే ఉన్నాయి. 2019 ఎన్నికల తర్వాత... టీడీపీలో ఈ పరిస్థితి మరీ ఎక్కువైపోయింది. టీడీపీని నెక్స్ట్ లీడ్ చేసేది జూనియర్ ఎన్టీఆరే... తర్వాత అంతా ఆయనే అన్న చర్చ ఎప్పట్నుంచో ఉంది?! అయితే ఇదీకాస్త... ఈ మధ్య ఎక్కువైపోయింది. తాజాగా టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ చేసిన కొన్ని కామెంట్స్ తో .. విషయం కాస్త పీక్స్ కు చేరింది. కట్ చేస్తే... టీడీపీ నేతల రియాక్షన్స్ పెద్దగా లేనప్పటికీ... అధికారపక్షం(వైసీపీ) నుంచి మాత్రం గట్టి రీసౌండ్ వస్తోంది. జూనియర్ ఎన్టీఆర్ గురించి లోకేశ్ మాట్లడటమేంటంటూ ఎదురుదాడి చేస్తున్న సీన్లు కనిపిస్తున్నాయి. ఇది పక్కనపెడితే... అసలు జూనియర్ ఎన్టీఆర్ అవసరం ఇప్పుడు టీడీపీకి ఉందా..? ఆయన రావాల్సిందేనా..? లోకేశ్ కామెంట్స్ పై ఇంత చర్చ ఎందుకు నడుస్తోంది..? ఎన్టీఆర్ పొలిటికల్ ఎంట్రీని కేవలం రాజకీయంగా మాత్రమే వాడుకోవాలని టీడీపీ చూస్తుందా..? లేక మనస్ఫూర్తిగానే ఆహ్వానిస్తుందా..? అనేది పొలిటికల్ కారిడార్ లో హాట్ టాపిక్ గా మారింది.పరిస్థితులు మనకు అనుకూలంగా లేనప్పుడు...నైతిక విలువలను గాలికి వదిలేయటం ఓ అవకాశవాదం. కానీ అది రాజకీయ నాయకుడి పరిణితిపై ఆధారపడి ఉంటుంది. సింపుల్ గా చెప్పాలంటే... 'మా బావ మనోభావాలు దెబ్బతినాయ్' అంటూ వీరసింహారెడ్డిలో బాలకృష్ణ ఓ డైలాగ్ చెప్తాడు. అచ్చం అలాగే ఎన్టీఆర్ పొలిటికల్ ఎంట్రీపై ప్రశ్న అడగటంతో... లోకేశ్ కూడా అదే పరిస్థితిని ఫేస్ చేశాడేమో అనిపిస్తోంది. దీనికి కారణం లేకపోలేదు... నిజంగానే జూనియర్ ఎన్టీఆర్ రాజకీయాల్లోకి వస్తే... నారా నాయకత్వం పెద్దగా ఆమోదం తెలపకపోవచ్చనే చర్చ ఎప్పట్నుంచో ఉంది?! ఇక అసలు మ్యాటర్ కి వస్తే..... రాష్ట్రవ్యాప్తంగా 'యువగళం' పేరుతో లోకేశ్ పాదయాత్రకు శ్రీకారం చుట్టిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా తిరుపతి వేదికగా 'హలో లోకేశ్' అనే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా



పలువురు అడిగిన ప్రశ్నలకు లోకేశ్ సమాధానాలు ఇచ్చారు. అయితే జూనియర్ ఎన్టీఆర్ రాజకీయరంగ ప్రవేశంపై అడిగిన ప్రశ్నకు లోకేశ్ రియాక్ట్ అయ్యారు.జూనియర్ ఎన్టీఆర్ రాజకీయాల్లోకి వస్తే వంద శాతం ఆహ్వానిస్తామంటూ లోకేశ్ ఆన్సర్ ఇచ్చారు. ఇదే సమయంలో కొన్ని కామెంట్స్ చేశారు. ఏపీ రాజకీయాల్లో సానుకూలమైన మార్పు తీసుకురావాలన్న తపన ఉన్నవారు...ఎవరు వచ్చినా తాను స్వాగతిస్తానంటూ మాట్లాడారు. ఇక్కడ మాత్రం జూనియర్ ఎన్టీఆర్ పేరు చెప్పకుండానే ఈ వ్యాఖ్యలు చేశారు లోకేశ్. అయితే టీడీపీ స్థాపకుడు, సీనియర్ ఎన్టీఆర్ మనవడిగా పేరొందిన జూనియర్ ఎన్టీఆర్ పొలిటికల్ ఎంట్రీపై సర్వత్రా చర్చ జరగుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో లోకేశ్ స్వాగతించటం తెలివైన జవాబే కావొచ్చు... కానీ మరోవైపు అదే జూనియర్ ఎన్టీఆర్... లోకేశ్ రాజకీయ భవిష్యత్తుకు అవరోధంగా మారుతారన్న భావన కూడా ప్రస్తుత టీడీపీ నాయకత్వంలో ఉందనే వాదన తెరపైకి వస్తోంది. ఇక వారసత్వ పోరులో ఉద్దేశపూర్వకంగానే జూనియర్ ఎన్టీఆర్ తో పాటు... సీనియర్ ఎన్టీఆర్ కుటుంబ సభ్యులను చంద్రబాబు పక్కన పెట్టారనే వాదన కేడర్ లో ఎప్పట్నుంచో ఉంది. ఇలాంటి పరిస్థితుల నేపథ్యంలో లోకేశ్ కామెంట్స్ ఆసక్తికరంగా మారాయనే చర్చ నడుస్తోంది.భవిష్యత్ లో టీడీపీ బాధ్యతలు ఎవరికి ఇవ్వాలన్న దానిపై చర్చ జరిగితే లోకేశ్ కు పోటీగా జూనియర్ ఎన్టీఆర్ రేసులోకి రావొచ్చన్న చర్చ ఉంది. అయితే 2009 ఎన్నికల్లో టీడీపీ తరపున ప్రచారం చేశారు జూనియర్ ఎన్టీఆర్. పార్టీ విజయం కోసం తీవ్రంగా కృషి చేశారు. కానీ ఆ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఓటమిపాలైంది. ఈ పరిణామాన్ని జూనియర్ ఎన్టీఆర్ ఫెయిల్యూర్ గా చూపిస్తే?. లోకేశ్ కు లైన్ క్లియర్ అయ్యే అవకాశం లేకపోలేదన్న అభిప్రాయాలు కూడా వ్యక్తమవుతున్నాయి. ఇక ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన(2014) తర్వాత... రాజకీయముఖ చిత్రం మారిపోయింది. ఏపీ, తెలంగాణ వేర్వురు కాగా.. నవ్యాంధ్రలో జరిగిన తొలి ఎన్నికల్లో టీడీపీ విజయం సాధించింది. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఎన్నికయ్యారు. ఓవైపు ప్రభుత్వాన్ని నడుపుతూనే... మరోవైపు తన రాజకీయలక్ష్యాన్ని కూడా నెరవేర్చే ప్రయత్నాలు చేశారు. పూర్తిగా జూనియర్ ఎన్టీఆర్ ను పక్కనపెట్టేశారు చంద్రబాబు. ఆయన కుమారుడైన నారా లోకేశ్ ను కేంద్రబిందువుగా మార్చే ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ఇక గతం చూస్తే 1995లో కూడా జూనియర్ ఎన్టీఆర్ తండ్రి హరికృష్ణను పార్టీలైన్ నుంచి తప్పించేలా చేసిన సంగతి తెలిసిందే. ఈ పరిణామం జూనియర్ ఎన్టీఆర్ మనసులో బలంగా నాటుకుపోయిందన్న చర్చ కూడా ఉంది.ఇక లోకేశ్... ఎన్టీఆర్ ను స్వాగతించటం వెనక మరో కోణం ఉందన్న చర్చ కూడా తెరపైకి వస్తోంది. వచ్చే ఎన్నికల్లో టీడీపీ- జనసేన పొత్తు ఉంటుందన్న వాతావరణం నెలకొంది. అయితే ఈ మైత్రికి జనసేనలోని ఓ వర్గం ఆమోదం తెలపడం లేదంట?! సొంతంగానే పోటీ చేయాలని ఆ పార్టీ అధినేత పవన్ కు సూచిస్తున్నారని తెలుస్తోంది. ఫలితంగా వచ్చే ఎన్నికల్లో కూడా టీడీపీ ఒంటరిగా పోటీ చేయాల్సి వస్తుంది. ఇదీ కాస్త ఆ పార్టీకి పెద్ద సమస్యగా మారొచ్చనే విశ్లేషణలు వినిపిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే లోకేశ్... జూనియర్ ఎన్టీఆర్ ను స్వాగతిస్తూ మాట్లాడారని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇక లోకేశ్ పాదయాత్ర వెనక కూడా పెద్ద మంత్రాంగమే నడిచిందని తెలుస్తోంది. తనని తాను నిరూపించుకునేందుకే పాదయాత్ర పేరుతో లోకేశ్ ను టీడీపీ నాయకత్వం ప్రజల్లోకి పంపించిందన్న చర్చ జోరుగా ఉంది. దీనికి కారణం కూడా జూనియర్ ఎన్టీఆర్ అన్న వాదన బలంగా ఉంది. ఎందుకంటే... పార్టీలోకి జూనియర్ ఎన్టీఆర్ ను ఆహ్వానించాలన్న స్వరాలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. ఈ నేపథ్యంలోనే ముందస్తుగా లోకేశ్ ను చంద్రబాబు సిద్ధం చేస్తున్నారన్న కోణంలో వార్తలు వస్తున్నాయి. వచ్చే ఎన్నికల నాటికి చంద్రబాబు వయసు కూడా 73 ఏళ్లకు చేరుతుంది. ఆరోజు నాటికి పరిస్థితులు ఎలా ఉంటాయో ఊహించలేం. ఈ విషయాన్ని ముందుగానే గ్రహించిన చంద్రబాబు... లోకేశ్ ను లీడర్ గా తీర్చిదిద్దే బాధ్యతను తీసుకున్నట్లు అర్థమవుతోంది. పాదయాత్ర ద్వారా ప్రజల్లోకి వెళ్తే... ఆదరణ దక్కే అవకాశం ఉంటుంది ఆయన అంచనా..! ఇదే కనుక చేయకపోతే పార్టీ నాయకత్వ బాధ్యతలు చూసే విషయంలో లోకేశ్ వెనకబడే అవకాశం ఉంది. అందుకే యువగళం యాత్రతో ప్రజల్లోకి వెళ్లేలా స్కెచ్ వేశారు చంద్రబాబు.

# విశాఖలో సిద్ధమవుతున్న మరో భవనం

**విశాఖపట్నం:**

విశాఖపట్నంపై జగన్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టింది. విశాఖను పరిపాలన రాజధానిగా చేస్తామని.. త్వరలో అక్కడి నుంచే పాలన సాగిస్తామని ప్రభుత్వం పదే పదే చెబుతోంది. తాను కూడా త్వరలో విశాఖకు షిఫ్ట్ అవుతానని ముఖ్యమంత్రి జగన్ ప్రకటించారు. ఈ నేపథ్యంలో.. కీలక విషయం వెలుగులోకి వచ్చింది. విశాఖలో ఆర్టీసీకి చెందిన ఓ భవనాన్ని అత్యవసరంగా ముస్తాబు చేస్తున్నారు. దీనిపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇంత అత్యవసరంగా ఎందుకు ముస్తాబు చేస్తున్నారనే చర్చ జరుగుతోంది.నడిబొడ్డున ఆర్టీసీకి చెందిన భవనాన్ని అత్యవసరంగా ముస్తాబు చేస్తున్నారు. ఈ భవనం ప్రస్తుతం శిథిలమై.. వినియోగంలో లేదు. ఇప్పటికిప్పుడు దీన్ని ఆధునికీకరిస్తుండటంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. విశాఖ ద్వారకా బస్టాండ్ కాంప్లెక్సులో.. ఆర్టీసీకి బహుళ వినియోగ భవనం ఉంది. 5 అంతస్తులతో విశాలమైన ప్రాంగణాలతో.. ఏళ్ల కిందట దీన్ని నిర్మించారు. వాటిలో కొన్ని అంతస్తులను పలు అవసరాలకు వినియోగించేవారు. మిగిలినవాటిలో కొన్నింటిని అద్దెకు ఇచ్చారు. అర్టీసీ బిల్డింగ్ ముందు పలు వాణిజ్య సముదాయాలు రావడంతో దానికి డిమాండ్ తగ్గిపోయింది.ఈ భవనానికి పార్కింగ్ సమస్య ఉండటంతో.. తీసుకునేందుకు ఎవరూ ఆసక్తి చూపలేదు. కొన్నేళ్లుగా అలాగే వదిలేయడంతో కొన్ని గదులు శిథిలావస్థకు చేరుకున్నాయి. ఇక్కడ ఆర్టీసీ అధికారులు తరచు డ్రైవర్లు, ఉద్యోగులకు శిక్షణ కార్యక్రమాలు పెడుతుంటారు. ఈ నేపథ్యంలో.. దీన్ని ముస్తాబు చేస్తున్నారు. అయితే.. దీన్ని ప్రభుత్వ అవసరాలకు ఉపయోగిస్తారనే ప్రచారం జరుగుతోంది. అందుకే కింది, మొదటి, రెండు, మూడో అంతస్తులను ఆధునీకీకరిస్తున్నారు. 20న ఏపీఎస్ ఆర్టీసీ చీఫ్ సివిల్ ఇంజినీర్ టెండర్ ప్రకటన ఇచ్చారు. రెండు నెలల్లోగా పనులు పూర్తిచేసి అప్పగించాలని టెండరు నిబంధనల్లో స్పష్టం చేశారు.అయితే.. ఇంత దీన్ని అత్యవసరంగా ఎందుకు ముస్తాబు చేస్తున్నారనే చర్చ విశాఖలో జరుగుతోంది. పరిపాలన రాజధానిగా విశాఖను చేస్తానని సీఎం జగన్ ప్రకటించడంతో.. దీన్ని ముస్తాబు చేస్తున్నారనే టాక్ వినిపిస్తోంది. ఈ భవనాన్ని ఏదైనా ప్రభుత్వ కార్యాలయంగా మారుస్తారని తెలుస్తోంది. అటు.. ఆర్టీసీ ప్రధాన కార్యాలయాన్ని విశాఖకు తరలిస్తారనే చర్చ కూడా జరుగుతోంది. ఇదే కాకుండా.. ఇంకా కొన్ని భవనాలను కూడా అధికారులు గుర్తిస్తున్నారని సమాచారం. ఈ నేపథ్యంలోనే.. ముఖ్యమంత్రి ఎప్పుడైనా విశాఖకు షిఫ్ట్ అవ్వొచ్చని ప్రచారం జరుగుతోంది.

# కార్పొరేట్ సెక్టార్ లో క్వైట్ హైరింగ్

**ముంబై :**

కార్పొరేట్ రంగంలో ట్రెండ్ ఎప్పటికప్పుడు మారిపోతూనే ఉంటుంది. కరోనా తరవాత ఈ మార్పుల వేగం పెరిగింది. గ్రేట్ రిజిగ్నేషన్‌తో మొదలై...క్వైట్ క్విట్టింగ్, మూన్ లైటింగ్ వరకూ వచ్చింది. దీనిపై ప్రపంచవ్యాప్తంగా చర్చ జరుగుతుండగానే ఇప్పుడు మరో ట్రెండ్‌ను ఫాలో అవుతున్నాయి టెక్ కంపెనీలు. దాని పేరే క్వైట్ హైరింగ్. అంటే సైలెంట్‌గా రిక్రూట్ చేసుకోవడం అన్నమాట. ప్రస్తుతానికి ఇండస్ట్రీలో ఈ ట్రెండ్‌కి మంచి డిమాండ్ ఉంది. కాస్ట్ కటింగ్‌లో భాగంగా భారీ సంఖ్యలో లేఆఫ్‌లు కొనసాగిస్తున్న సంస్థలకు..మ్యాన్ పవర్‌ను భర్తీ చేసుకునేందుకు ఈ క్వైట్ హైరింగ్ ట్రెండ్ పెద్ద సాయమే చేస్తోంది. ఫుల్ టైమ్ ఎంప్లాయ్‌లను నియమించుకోకుండానే...పని పూర్తి చేసేందుకు ఇది తోడ్పడుతోంది. టెక్నికల్ కన్సల్టింగ్ అండ్ రీసెర్చ్ కంపెనీ ఈ విషయం స్పష్టం చేసింది. ఈ కంపెనీ ప్రకారం...అత్యవసర సమయాల్లో ఈ క్వైట్ హైరింగ్ ప్రక్రియ టెక్ సంస్థలకు భారీ ఊరట కలిగిస్తోంది. ఉన్న మ్యాన్ పవర్‌తోనే అన్ని పనులూ సకాలంలో చక్కదిద్దుకునేలా సహకరిస్తోంది. క్వైట్ హైరింగ్ అంటే ఉన్న ఉద్యోగులతోనే అవసరమైన పనులు చేయించుకోవడం. ఇంకాస్త అర్థమయ్యేలా చెప్పాలంటే...ఉదాహరణకు ఓ కంపెనీ ఈ ఏడాదిలో కొన్ని టార్గెట్‌లు పెట్టుకుంది అనుకుందాం. అయితే..ఆ టార్గెట్‌ను రీచ్ కావాలంటే అదనంగా ఐదుగురు ఉద్యోగులను రిక్రూట్ చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. వీళ్లను రిక్రూట్ చేసుకుని ట్రైనింగ్ ఇచ్చి ఆ పని పూర్తి చేసే సరికి సమయం అంతా వృథా అవుతుంది. అలా కాకుండా వేరే డిపార్ట్‌మెంట్‌లో ఉన్న ఉద్యోగులను ఇప్పుడు రీసోర్సెస్ అవసరమున్న డిపార్ట్‌మెంట్‌కు బదిలీ చేస్తే ఆ పని సులువుగా పూర్తి చేసుకోవచ్చు. 5గురు డేటా సైంటిస్ట్‌లు అవసరం అనుకుంటే...డేటా అనలిస్ట్‌ల విభాగంలో నుంచి ఐదుగురు ఉద్యోగులను డేటా సైంటిస్ట్ డిపార్ట్‌మెంట్‌లోకి పంపుతారు. పని పూర్తి చేస్తారు. ఇదంతా చాలా సైలెంట్‌గా జరిగిపోతుంది. అందుకే దీన్ని క్వైట్ హైరింగ్ అంటారు. ఇది వినటానికి బాగానే ఉంది కానీ డిపార్ట్‌మెంట్‌లు మారిపోతే వాళ్లు మాత్రం ఎలా పని చేయగలరు అనే సందేహం రావచ్చు. కానీ ప్రస్తుతమున్న పరిస్థితుల్లో ఉద్యోగం ఉంటే చాలని అనుకుంటున్నారు చాలా మంది. అందుకే సవాళ్లు స్వీకరించేందుకు ముందుకొస్తున్నారు. స్కిల్స్ అప్‌గ్రేడ్ చేసుకుంటున్నారు. కొత్త టెక్నాలజీలు తెలుసుకుంటున్నారు. ఇవన్నీ వాళ్ల కెరీర్‌కు మంచి బూస్ట్ ఇచ్చేవే. ఇన్ని ప్రయోజనాలు ఉన్నప్పుడు కొద్ది రోజులు కష్టపడితే తప్పేముంది..? అనుకుంటున్నారు చాలా మంది ఉద్యోగులు. మారు మాట్లాడకుండా పని చేసేస్తున్నారు. అలా అని కంపెనీలు ఒత్తిడి పెంచితే అసలుకే మోసం వస్తుంది. అందుకే కంపెనీలు ఇలాంటి సవాళ్లు స్వీకరించి పని చేసే వాళ్లకు ఇన్సెంటివ్‌లు ఇవ్వాలని టెక్ నిపుణులు సూచిస్తున్నారు. వన్ టైమ్ బోనస్,అదనపు వీకాఫ్‌లు, పని గంటల్లో ఫ్లెక్సిబిలిటీ లాంటివి ఇస్తే వాళ్లు ఉత్సాహంగా పని చేస్తారని చెబుతున్నారు. నిజానికి 2022లోనే గూగుల్ ఈ క్వైట్ హైరింగ్ ట్రెండ్‌ను ఫాలో అయింది.

# ఈశాన్యం కమలానిదే...

**న్యూఢిల్లీ :**

ఈశాన్య రాష్ట్రాల శాసనసభలకు సోమవారం పోలింగ్ ముగిసిన నాగాలాండ్, మేఘాలయ, త్రిపుర లలోనూ ఇదే పరిస్థితి. మౌలిక సదుపాయలు మెరుగుపడవు, నిరుద్యోగిత ఎడతెగని నిత్యసమస్య, అక్రమ మైనింగ్ ఆగదు, హద్దులు దాటే అవినీతి.. ప్రజల బాగోగులు ఏ మాత్రం పట్టని పాలకులదే ఇష్టారాజ్యం. ఒకటీ, అర రాష్ట్రాలు తప్ప ఇదీ ఈశాన్య రాష్ట్రాల్లో నెలకొన్న రాజకీయ చిత్రం. అభివృద్ధి చేసో, సంక్షేమం అమలుపరచో ప్రభుత్వాలు, పార్టీలు ప్రజాభిమానం చూరగొని ఎన్నికలు గెలిచే వాతావరణం లేని దిబ్బరాజ్యాలుగా మారాయి ఈశాన్య రాష్ట్రాలు. అధికారం, డబ్బు, కేంద్రంలో ప్రభుత్వం వంటివి ఎన్నికల్లో ఇటీవల కీలకపాత్ర వహిస్తున్నాయి. పరిస్థితులు వాటంతట అవి ప్రజానుకూలంగా మారవేమో..? కనీసం ప్రభుత్వాలైనా మారుతాయా? మారే ప్రభుత్వాలైనా ప్రజాజీవితాల్లో మార్పులకు వాకిళ్లు తెరుస్తాయా? ఇదే, ఇప్పుడు సమాధానం రావాల్సిన కోటి రూకల ప్రశ్న.పాతికేళ్ల మాణిక్ సర్కార్ ప్రభుత్వానికి, మూడున్నర దశాబ్దాల కమ్యూనిస్టు పాలనకు చరమగీతం పాడి త్రిపురలో అయిదేళ్ల కింద ప్రభుత్వ ఏర్పాటుతో చరిత్ర సృష్టించిన బీజేపీ, ఇప్పుడు అదే ఊపులో లేదు. పాలకపక్షం పట్టుసడలి విడివిడిగానైనా విపక్షమే బలపడిరది. పాలన నిలుపుకోవడానికి బీజేపీ తంటాలుపడుతోంది. కమ్యూనిస్టులు కాంగ్రెస్‌తో 'చేయి' కలిపినా... అధికారం దక్కేంత బలపడలేదు. మేఘాలయలో బీజేపీ భాగస్వామిగా ఆరుపార్టీలతో సంకీర్ణ సర్కారు నెలకొల్పిన 'నేషనల్ పీపుల్స్ పార్టీ' (ఎన్పీపీ) ఇప్పుడా నమ్మకంతో లేదు. 1972 లో రాష్ట్రం ఏర్పడ్డ నుంచీ తప్పని సంకీర్ణాల శకం ఇంకా కొనసాగినా.. ఏ పార్టీకీ తగినన్ని స్థానాలు దక్కని నేటి స్థితిలో, ఏ ముక్క, ఎవరితో కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందో కూడా తెలియని అయోమయ స్థితి మేఘాలయది! రాత్రికి రాత్రి ఏకమొత్తంగా ఎమ్మెల్యేలంతా పార్టీ మారిన నాగాలాండ్‌లో ఇప్పుడున్నదంతా పాలకపక్షమే! చట్టసభలో దాదాపు



విపక్షం లేని పరిస్థితుల్లో ఎన్నికలు జరిగిన ఈ తరుణంలో.... ప్రజలెవరికి పట్టం కడతారో తెలియని అస్పష్ట చిత్రం జనక్షేత్రంలో వేలాడుతోంది. దేశ రాజకీయాల్ని మలుపుతిప్పే ఎన్నికల సంకేతాలేమీ ఈ మూడు (ఈశాన్య) రాష్ట్రాల ఫలితాల నుంచి వెలువడవన్నది కఠిన వాస్తవం.అరవయ్యేసి అసెంబ్లీ స్థానాలున్న మూడు రాష్ట్రాల్లో, ఒక్కో చోట ఎంపిక చేసిన 15 నియోజకవర్గాల్లోనూ నాలుగేసి పోలింగ్ స్టేషన్ల పరిధి, ప్రతిచోటా 20 చొప్పున శాంపిల్ సేకరించి, సమాచారాన్ని విశ్లేషించింది. ఇది కాకుండా, పీపుల్స్‌పల్స్ సర్వేయర్లు అన్ని నియోజకవర్గాలూ తిరిగి, పలువురితో ముచ్చటించి ఆయా నియోజకవర్గాల్లో, తద్వారా ఆయా రాష్ట్రాల్లో నెలకొని ఉన్న 'జనం ఆలోచనా సరళి' (మూడ్ ఆఫ్ ది స్టేట్)ని కూడా తెలుసుకున్నారు. చివరి విడత పోలింగ్ పూర్తయి, సర్వేలపై ఎన్నికల సంఘం విధించిన కట్టడి గడువు ముగిసేటప్పటికి మూడు రాష్ట్రాల్లో స్థూలంగా ఇదీ చిత్రం! జాతీయ పార్టీలైన బీజేపీ, కాంగ్రెస్, కమ్యూనిస్టు పార్టీ(సీపీఎం)లు త్రిపురలో తలపడుతున్నాయి. ఒక్కపెట్టున తృణమూల్ కాంగ్రెస్ పార్టీ వచ్చి ఇక్కడ హడావుడి చేస్తున్నా, సీట్ల పరంగా అది ప్రభావం చూపే అవకాశం లేదు. తమ కోటలు బద్దలుకొట్టిన బీజేపీపై ఈసారి ప్రతీకారం తీర్చుకునే పట్టుదలతో సీపీఐ(ఎం) కాంగ్రెస్‌తో 'చేయి' కలిపింది. కిందటి ఎన్నికలతో పోల్చి చూస్తే బీజేపీ హవా తగ్గినా, అత్యధిక స్థానాలు గెలిచే అవకాశముంది. 2018 అసెంబ్లీ ఎన్నికలు, తర్వాత లోక్‌సభ (2019) ఎన్నికలు, చివర్లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో (2021) నూ బీజేపీ ఆదిపత్యమే కొనసాగింది. దాదాపు నాలుగేళ్లపాటు ఏకపక్ష దోరణి, వివాదాస్పద వ్యాఖ్యలతో 'రాజ్యం' చేసిన బీజేపీ ముఖ్యమంత్రి బిప్లబ్ కుమార్ దేబ్‌ను చివరి యేడాదిలో మార్చడం కొంతలో కొంత పార్టీకి మేలు చేసిందనే భావన ఉంది. ప్రభుత్వ, ముఖ్యంగా ఇదివరకటి ముఖ్యమంత్రి ఏకపక్ష దోరణితో పాటు ఎన్నికల హామీల వైఫల్యాలను విపక్షాలు తమ ప్రచారంలో ఎండగట్టాయి. వారి ప్రచారాన్ని తిప్పి కొట్టడమే కాకుండా, కేరళలో ముఖాముఖి తలపడే కాంగ్రెస్ కమ్యూనిస్టులు ఇక్కడ జట్టు కట్టడం కేవలం అవకాశవాద రాజకీయమని, వారి కలయికను బీజేపీ జనంలో పలుచన చేసేందుకు యత్నించింది. తుది ఫలితాలెలా ఉంటాయన్నది ఉత్కంఠ.

# తెలంగాణలో చంద్రబాబు వ్యాఖ్యల కలకలం

**హైదరాబాద్ :**

తెలంగాణలో టీడీపీని మళ్లీ పొలిటికల్ ట్రాక్‌లో పెట్టడానికి చంద్రబాబు ప్రయత్నిస్తున్నారు. అందుకోసం తెలంగాణ టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్‌తో కలిసి ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అంతవరకు బాగానే ఉంది..కానీ ఆ తర్వాతే ఆయన చేసిన కామెంట్ తెలంగాణ రాజకీయాల్లో హీట్ పెంచింది. బీఆర్ఎస్ నుంచి కౌంటర్లు రావడం మొదలైంది. ఇంతకీ చంద్రబాబు ఏమన్నారుటీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాతే తెలంగాణ ప్రజలు వరి బియ్యం ఆహారంగా తీసుకోవడం ప్రారంభించారంటూ చంద్రబాబు చేసిన వ్యాఖ్యలు.. దుమారం రేపుతున్నాయి. టీడీపీ అధినేత వ్యాఖ్యలపై తెలంగాణ పొలిటికల్ లీడర్స్ ఫైర్ అవుతున్నారు. తెలంగాణలో టీడీపీని మళ్లీ పొలిటికల్ ట్రాక్ లోకి తేవడంపై దృష్టి సారించిన చంద్రబాబు.. ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమాన్ని హైదరాబాద్ లో ప్రారంభించారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ తో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా మాట్లాడిన చంద్రబాబు.. ఎన్టీఆర్ ప్రభుత్వం రాకముందు తెలంగాణ ప్రజలు జొన్నలు, రాగులు, సజ్జలు ఆహారంగా తీసుకునే వారని.. ముఖ్యమంత్రిగా ఎన్టీఆర్ ప్రవేశపెట్టిన రూ. 2 కే కిలో బియ్యం పథకంతో తెలంగాణ ప్రజలు వరి బియ్యం ఆహారంగా తీసుకోవడం మొదలు పెట్టారని వ్యాఖ్యానించారు. దేశంలో ఆహార భద్రతకు ఆ పథకమే పునాదులు వేసిందని చెప్పుకొచ్చారుఈ వ్యాఖ్యలే తెలంగాణ రాజకీయాల్లో పెను దుమారం రేపుతున్నాయి. చంద్రబాబు చరిత్ర తెలుసుకుని మాట్లాడాలని వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి హితవు పలికారు. చంద్రబాబు అవగాహనా రాహిత్యానికి ఇదో నిదర్శనమన్నారు. ఈ సందర్భంగా మహాకవి శ్రీనాథుడు ఆరు శతాబ్దాల క్రితమే ఆంధ్ర ప్రాంత ఆహారం గురించి రాశారన్నారు నిరంజన్ రెడ్డి. 11వ శతాబ్దం నాటికే కాకతీయుల కాలంలో నిర్మించబడిన గొలుసుకట్టు చెరువుల కింద తెలంగాణ.. వరి, గోధుమలు, కొర్రలు, జొన్నలు, పెసలు, అల్లం, పసుపు, ఉల్లి, చెరకు పంటలకు ప్రసిద్ధి గాంచిందని చెప్పారు.ఇప్పుడు కిలో రెండ్రూపాయల బియ్యం పథకం గురించి చెప్పి టాక్ ఆఫ్ ద తెలంగాణ పాలిటిక్స్ అయ్యారు.

## వైసీపీ ఎమ్మెల్యే ముస్తఫా కుటుంబ సభ్యుల ఇళ్లల్లో ఐటీ సోదాలు

**గుంటూరు**

వైసీపీ ఎమ్మెల్యే ముస్తఫా కుటుంబ సభ్యుల ఇళ్లల్లో ఐటీ సోదాలు నిర్వహించడం జిల్లా వ్యాప్తంగా కలకలం రేపుతోంది. ముస్తఫా సోదరుడు కనుమ ఇంట్లో ఐటీ సోదాలు కొనసాగుతున్నాయి. ప్రస్తుతం కనుమ అంజుమన్ కమిటి అధ్యక్షుడుగా ఉన్నారు. ఎమ్మెల్యే ముస్తఫా వ్యాపార లావాదేవీలను కనుమ చూసుకుంటున్నారు. అధికార పార్టీ నేత ఇంట్లో ఐటీ సోదాలతో తీవ్ర కలకలం రేగుతోంది. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో 2014, 2019 ఎన్నికల్లో ముస్తఫా వైసీపీ నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు. అయితే ఈ సారి ఎన్నికల్లో మాత్రం తాను నిలబడబోనని.. తన కూతురు పోటీ చేస్తుందని ఇప్పటికే ముస్తఫా ప్రకటించారు. గతంలో ముఖ్యమంత్రి జగన్ తమ నియోజకవర్గానికి వచ్చిన నేపథ్యంలో ఆయనకు ముస్తఫా తన కుమార్తెను పరిచయం చేశారు. రెండో సారి ఎమ్మెల్యేగా ఎన్నికైన సమయం నుంచి ముస్తఫా కుమార్తె నూరి ఫాతిమా రాజకీయాల్లో యాక్టివ్ అయ్యారు. తండ్రితో పాటుగా పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. ప్రభుత్వ కార్యక్రమాలకు హాజరు అవుతున్నారు.

## రాజా సింగ్ కు కొత్త బుల్లెట్ ప్రూఫ్ కారు

**హైదరాబాద్**



గోశామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ కు ఎట్టకేలకు ప్రభుత్వం కొత్త బులెట్ ప్రూఫ్ వెహికిల్ కేటాయించింది. గత కొన్ని రోజులుగా బులెట్ ప్రూఫ్ వాహనం రిపేర్లు రావడంతో రాజాసింగ్ ఇబ్బంది పడ్డారు. ఇటీవల పాకిస్థాన్ నుంచి బెదిరింపు ఫోన్ కాల్స్ వచ్చాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం కొత్త బులెట్ ప్రూఫ్ వెహికిల్ ని కేటాయించింది.

## విశాఖలో పారిశ్రామిక అభివృద్ది

**విశాఖపట్నం**

విశాఖపట్నం-చెన్నై,చెన్నై-బెంగళూరు, హైదరాబాద్-బెంగళూరు వంటి మూడు పారిశ్రామిక కారిడార్లను పెద్ద పెట్టుబడి అవకాశాలుగా ప్రభుత్వం భావిస్తుందని విఎంఆర్డిఏ చైర్మన్ తూర్పు నియోజకవర్గం అక్కిరామాని విజయ నిర్మల పేర్కొన్నారు. ఈ సందర్భంగా విశాఖలోని వైసిపి జిల్లా కార్యాలయంలో గ్లోబల్ ఇన్వెస్ట్మెంట్ సమ్మిట్ నిర్వహణపై ఆమె మాట్లాడు తూ లక్షలాది మంది యువతకు పెట్టుబడులు తీసుకురావడంతోపాటు ఉద్యోగావకాశాలు కల్పించడమే గ్లోబల్ ఇన్వెస్టర్ల సదస్సు లక్ష్యం ఆంధ్రప్రదేశ్తో వివిధ రంగాల్లో వ్యాపారం చేసేందుకు దాదాపు 20 దేశాలు సిద్ధంగా ఉన్నా యి. 2 లక్షల కోట్ల రూపాయల విలువైన అవగాహన ఒప్పందాలు వస్తా యని భావిస్తున్నామన్నారు.జీ.ఐ.ఎస్ 2023 ఏరోస్పేస్, డిఫెన్స్, ఫుడ్ ప్రాసెసింగ్, ఆటోమొబైల్, ఎలక్ట్రిక్ వెహికల్, ఎలక్ట్రానిక్స్ ఉ ఐటీ, హెల్త్కేర్ ఉ మెడికల్ ఎక్విప్మెంట్,న్ఫ్రాస్ట్రక్చర్, ఎం.ఎస్.ఎం.ఈలు ఉ స్టార్టప్లు, పెట్రోలియం ఉ పెట్రోకెమి కల్స్, ఫార్మాస్యూటికల్స్ ఉ లైఫ్ సైన్సెస్, పునరుత్పాదక శక్తి, నైపుణ్యా భివృద్ధి ఉ విద్య, వస్త్రా, పర్యాటకం వంటి 14 రంగాలపై ప్రభుత్వం దృష్టి సారించిందని అన్నారు.

## వేపాడ చిరంజీవిని గెలిపించాలి

**అనకాపల్లి**

ఉత్తరాంధ్ర పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు బలపరిచిన, వేపాడ చిరంజీవిని గెలిపించాలని తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీష్ ఆధ్వర్యంలో అనకాపల్లి పార్లమెంటు కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు,
ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీష్, మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అవలభిస్తున్న తీరును ఎండగట్టాలని అన్నారు.జగన్మోహన్ రెడ్డి పాలనకు చరమగీతం పాడి ప్రతి విద్యార్థిని, విద్యార్థులు తెలుగుదేశం పార్టీ బలపరిచిన వేపాడ చిరంజీవి కి తొలి ప్రాధాన్యత ఓటును వేసి మంచి మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు, తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు డాక్టర్ నారాయణరావు మాట్లాడుతూ రానున్న సారవేత్రిక ఎన్నికల్లో టిడిపి ప్రభుత్వం గెలవడానికి ఇది ఒక మంచి అవకాశమని అన్నారు, ఉత్తరాంధ్రలో ఉన్నా విద్యావంతులు, ఎమ్మెల్సీ అభ్యర్థి వ్యాపాడ చిరంజీవి మాట్లాడుతూ మేధావులు, టిడిపి నాయకులు కార్యకర్తలు గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## పశుగ్రాసం దగ్ధం రూ 30 వేలు నష్టం.

**చాగలమర్రి**

పట్టణం లోని అడ్డవాగు సెంటర్ నుండి ఈద్గాకు వెళ్ళే రహదారి సమీపంలో మంగళవారం ప్రమాదవశాత్తూ జరిగిన అగ్నిప్రమాదం లో పశుగ్రాసం దగ్ధం అయ్యింది. పట్టణానికి చెందిన మహమ్మద్ గౌస్ కళ్ళంలో గడ్డివాము వేసేందుకు తరలించిన జొన్న చొప్ప,వరిగడ్డి ఈ ప్రమాదంలో దగ్ధమయ్యాయి.పశుగ్రాసం కాలడాన్ని గుర్తించిన స్థానికులు మంటలను అదుపు చేసేందుకు ప్రయత్నించారు.విషయం తెలుసుకున్న ఆళ్ళగడ్డ అగ్నిమాపక దళం సంఘటనా స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేసారు.

# నిలిచిపోయిన హ్యాపీనెస్ట్ ప్రాజెక్టు..రెరా ఆగ్రహం

**గుంటూరు:**



ఎన్నికలకు ముందు అమరావతి ప్రాంతంలో సిఆర్డిఏ ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన హ్యాపీ నెస్ట్ ప్రాజెక్టు ఎన్నికల తర్వాత అనూహ్యం నిలిచిపోయింది. రికార్డు సమయంలో నిర్మాణానికి ముందే వేలంలో విక్రయాలు పూర్తైన హ్యాపీనెస్ట్ పథకంలో సొంతిళ్లను దక్కించు కునేందుకు ప్రవాస భారతీయులతో పాటు మధ్యతరగతి, ఉన్నత ఆదాయ వర్గాల ప్రజలు పోటీలు పడ్డారు.ఆన్లైన్ బిడ్డింగ్ పథకానికి పెద్ద ఎత్తున ఆదరణ లభించింది. అయితే ఆ తర్వాత వారికి కష్టాలు తప్పలేదు. రాజధాని అమరావతిలో భాగంగా తలపెట్టిన హ్యాపీనెస్ట్ ప్రాజెక్టు నిర్మించి ఫ్లాట్లను కొనుగోలుదారులకు అప్పగించడంలో సీఆర్డీఏ విఫలమైనందుకు వడ్డీ చెల్లించాలంటూ ఆంధ్రప్రదేశ్ స్థిరాస్థి వ్యాపార నియంత్రణ సంస్థ -ఏపీ రెరా కీలక తీర్పునిచ్చింది.పిటిషనర్లు చెల్లించిన సొమ్ముపై స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రైమ్ లెండింగ్ రేటుతో పాటు మరో 2% కలిపి మొత్తం 16.15% వడ్డీ చెల్లించాలని పేర్కొంది. 2021 జూన్ 30 నుంచి ఫ్లాట్లను స్వాధీనపరిచేంత వరకు వడ్డీ సొమ్ము చెల్లించాలని తేల్చి చెప్పింది. రెరా సభ్యుడు చందు సాంబశివరావు ఈ మేరకు కీలక తీర్పునిచ్చారు. హ్యాపీనెస్ట్ నిర్మాణంలో జాప్యమేర్పడినందున తాము చెల్లించిన సొమ్ముకు వడ్డీ చెల్లించాలని ఏపీసీఆర్డీఏ కమిషనర్పై మద్దినేని వెంకట సాయిబాబు, మరో 11 మంది రెరాను ఆశ్రయించారు.ప్రాజెక్టును త్వరగా పూర్తిచేసేలా ఆదేశించాలని కోరారు. మానసిక వేదనకు గురిచేసినందుకు రూ.20 లక్షల చొప్పున పరిహారం చెల్లించాలని కోరారు. వారి తరఫున న్యాయవాది కారుమంచి ఇంద్రనీల్బాబు వాదనలు వినిపించారు. ఒప్పందం ప్రకారం అపార్టుమెంటును 2021 డిసెం బరుకు అప్పగిస్తామన్నారని, ఇందులో సీఆర్డీఏ విఫలమైందని వివరించారు. రిజిస్ట్రేషన్కు సమయం పొడిగించినంత మాత్రాన ఫ్లాటు యజమానుల హక్కులకు భంగం కలిగించడానికి వీల్లేదని రెరా ఇచ్చిన నోటిఫికేషన్లో పేర్కొందని తెలిపారు. మరోవైపు సీఆర్డీఏ తరఫున ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది కాసా జగన్ మోహన్ రెడ్డి వాదనలు వినిపించారు. ప్రాజెక్టు రిజిస్ట్రేషన్ కాలాన్ని ఏపీ రెరా పొడిగిం చిందని తెలిపారు. ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు గుత్తేదారును ఏర్పాటు చేసుకునే దిశలో సీఆర్డీఏ ముందుకెళుతోందని వివరించారు. సీఆర్డీఏ వాదనలను రెరా సభ్యుడు తోసిపుచ్చారు. ఆంధ్రప్రదేశ్లో వైఎస్సార్సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సిఆర్డిఏ చేపట్టిన అన్ని ప్రాజెక్టుల్ని ప్రభుత్వం నిలిపివేసింది. మిగిలిన ప్రాజెక్టులు ప్రభుత్వం సొంతంగా చేపట్టినవి కావడంతో పెద్దగా చిక్కులు తలెత్తలేదు. హ్యాపీనెస్ట్ పథకంలో సొంతింటి కల నెరవేర్చుకోడానికి సాధారణ ప్రజలు పెట్టుబడులు పెట్టడంతో సిఆర్డిఏ చిక్కుల్లో పడింది. మూడున్నరేళ్లకు పైగా ఒక్క అడుగు కూడా ప్రాజెక్టు పనుల్లో ముందడుగు సాధించలేకపోయింది. రాజధానిని అమరావతి నుంచి విశాఖపట్నం తరలించాలనే ఆలోచనలో ఉన్న ప్రభుత్వం హ్యాపీనెస్ట్పై పెద్దగా దృష్టి పెట్టలేదు. దీంతో ప్రాజెక్టులో ప్రాజెక్టుల్లో ఇళ్లను కొనుగోలు చేసిన వారు నిండా మునిగిపోయారు.

# రాధా మళ్లీ పార్టీ మార్పు ప్రచారం

**విజయవాడ :**



వంగవీటి రాధా.. తెలుగు రాష్ట్రాల్లో పరిచయం అక్కర్లేని పేరు. ఆయన రాజకీయ పయనంపై ఎలా ఉండబోతోంది.. 2024 ఎన్నికలు, రాజకీయ భవిష్యత్పై క్లారిటీతో ఉన్నారా. టీడీపీలోనే కొనసాగుతారా, పార్టీ మారిపోతారా. కొద్దిరోజులుగా ఇవే ప్రశ్నలు వెంటాడుతున్నాయి.. పార్టీ మారతారని ప్రచారం జరుగుతున్నా.. రాధా మాత్రం తన పని తాను చేసుకుంటూ ముందుకు సాగుతున్నారు. తాజాగా రాధా పార్టీ మారతారని మరో ప్రచారం జరుగుతోంది.రాధా త్వరలోనే టీడీపీకి గుడ్ బై చెబుతారనే ప్రచారం జరుగుతోంది. సోషల్ మీడియాలో చర్చ జరుగుతోంది.. ఆయన పార్టీ మారడం ఖాయం అంటున్నారు. వంగవీటి జనసేన పార్టీలో చేరబోతున్నట్లు ఐహాగానాలు వినిపిస్తున్నాయి. ఏకంగా ముహూర్తం కూడా ఫిక్స్ చేశారు.. మార్చి 14న జనసేన పార్టీ ఆవిర్భావ సభ ఉంది. అదే రోజు పవన్ కళ్యాణ్ సమక్షంలో చేరిక ఉంటుందని చెబుతున్నారు. అలాగే మార్చి 22 ఉగాది రోజున చేరే అవకాశం ఉందంటున్నారు. రాధా చేరికకు జనసేనాని గ్రీన్ సిగ్నల్ ఇచ్చారని చెబుతున్నారు. వంగవీటితో పాటు యలమంచిలి రవి, పలువురు నేతలు పవన్ సమక్షంలో కండువా కప్పుకుంటారని చెబుతున్నారు.వంగవీటి రాధా జనసేనలో చేరితే.. ఎక్కడి నుంచి పోటీ చేస్తారో కూడా సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. విజయవాడ సెంట్రల్ నుంచి పోటీ చేస్తారని చెబుతున్నారు. అయితే ఒకవేళ టీడీపీ, జనసేనల మధ్య పొత్తు ఉంటే సీట్ల సర్దుబాటు సమస్య కూడా ఉంది. ఒకవేళ జనసేన నుంచి రాధా పోటీ చేస్తే.. టీడీపీ మాజీ ఎమ్మెల్యే బొండా ఉమా పరిస్థితి ఏంటనే చర్చ జరుగుతోంది. బొండా ఉమకు టీటీడీప ప్రత్యామ్నాయం చూపించాల్సి ఉంటుంది. దీంతో రాజకీయం ఆసక్తికరంగా మారింది.రాధా 2004లో విజయవాడ తూర్పు నియోజకవర్గ నుంచి పోటీ చేసి ఓడిపోయారు. విజయవాడ 2009లో ప్రజారాజ్యం నుంచి పోటీ చేసిన వంగవీటి మల్లాది విష్ణు చేతిలో అతి తక్కువ మెజార్టీతో ఓడిపోయారు. ఆ తర్వాత వైఎస్సార్సీపీలో చేరిన రాధా.. 2014 ఎన్నికల్లో విజయవాడ తూర్పు నియోజకవర్గం నుంచి పోటీచేసి ఓడిపోయారు. 2019 ఎన్నికల సమయంలో టీడీపీలో చేరిన ఆయన.. ఎక్కడి నుంచి పోటీ చేయలేదు. టీడీపీ అభ్యర్థుల తరపున ప్రచారానికి పరిమితం అయ్యారు. 2019 ఎన్నికల ఫలితాల తర్వాత రాధా రాజకీయాలకు కాస్త దూరంగా ఉంటున్నారు. ఆ తర్వాత కొద్దిరోజులకు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ను కలవడంతో పార్టీ మారతారని అప్పట్లోనే ఊహాగానాలు వినిపించాయి. అమరావతి రైతుల ఉద్యమానికి మద్దతు తెలిపారు.. రాష్ట్రవ్యాప్తంగా పలు కార్యక్రమాలకు మాత్రం హాజరవుతున్నారు. రాధా టీడీపీలోనే ఉన్నారని చెబుతున్నా.. ఆయన మాత్రం పార్టీ సమావేశాలు, కార్యక్రమాలకు హాజరు కావడం లేదు

# కొరియర్ ద్వారా అక్రమచందనం తరలింపు

**కడప:**

కొరియర్ సర్వీస్ మాటున ఎర్ర చందనాన్ని అక్రమంగా రవాణా చేస్తున్న ముఠాను కడప జిల్లా పోలీసులు అరెస్ట్ చేశారు. జిల్లా వ్యాప్తంగా ఎర్రచందనం అక్రమ రవాణాపై పోలీసుల విస్తృత దాడులు నిర్వహించారు. ఈ క్రమంలోనే స్మగ్లింగ్ చేస్తున్న అంతర్రాష్ట్ర స్మగ్లర్ తో పాటు మరో ఐదుగురిని పోలీసులు పట్టుకున్నారు. సుమారు 40 ఎర్ర చందనం దుంగలు, గూడ్స్ వాహనం, స్కార్పియో, 4 మోటార్ సైకిళ్లను స్వాధీనం చేనుకున్నారు.జమ్మలమడుగు కొండాపురం మండలం తాడిపత్రి ముద్దనూరు బైపాస్ రోడ్డులో డంప్ చేసిన ఎర్రచందనం దుంగల లోడను పలువురు వాహనంలోకి ఎక్కిస్తున్నారు. అదే సమయంలో పోలీసులు అక్కడకు వెల్లగా.. స్మగ్లింగ్ కు పాల్పడుతున్న వారందరినీ అరెస్ట్ చేశారు. ఇందులో కరుడు కట్టిన అంతర్రాష్ట్ర ఎర్ర చందనం స్మగ్లర్ మండాది భాస్కర్ రెడ్డి కూడా ఉన్నారు. మోస్ట్ వాంటెడ్ స్మగ్లర్ మండాది భాస్కర్ రెడ్డి స్వగ్రామం ప్రొద్దుటూరు. ఇన్నాళ్లకు అతడు పోలీసులకు చిక్కాడు. అయితే ఇదే విషయాన్ని మీడియా సమావేశంలో జిల్లా ఎస్పీ అన్బు రాజన్ తెలిపారు. స్మగ్లర్ల అరెస్టులో కీలక పాత్ర పోషించిన అడిషనల్ ఎస్పీ అడ్మిన్ తుషార్ డూడీ , ఫ్యాక్షన్ జోన్ డిఎస్పీ చెంచు బాబు, జమ్మలమడుగు డీఎస్పీ నాగరాజు, రెడ్ శాండల్ టాస్క్ ఫోర్స్ ఇన్స్ పెక్టర్ నాగభూషణం, కొండాపురం సీఐ సుదర్శన్ ప్రసాద్, ఎస్సై సత్యనారాయణ, టాస్క్ ఫోర్స్ ఆర్.ఎస్సై వెంకటేశ్వర్లు మిగతా సిబ్బందిని జిల్లా ఎస్పి అన్బు రాజన్ అభినందించారు. శేషాచలం అటవీ ప్రాంతానికే సొంతమైన అరుదైన సంపద ఎర్రచందనం. శేషాచలం అటవీ ప్రాంతంలోని ఎర్రచందనం చెట్లను నరికి విదేశాలకు ఎగుమతి చేస్తూ కోట్లు సంపాదిస్తున్నారు కొందరు స్మగ్లర్స్. అయితే ఎర్రచందనం అక్రమ రవాణాపై ప్రత్యేక దృష్టి సారించిన తిరుపతి టాస్క్ ఫోర్స్ అధికారులు పక్కా వ్యూహంతో పోలీసు యూనిఫాంతో ఎర్రచందనం అక్రమ రవాణాకు పాల్పడున్న ఇద్దరు మోస్ట్ వాంటెడ్ స్మగ్లర్ బ్రదర్స్ ను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు. వీరి వద్ద నుండి పోలీసు యూనిఫాం, సెల్ఫోన్స్, కారు, ఎర్రచందనం దుంగలలను టాస్క్ ఫోర్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు .తిరుపతి టాస్క్ ఫోర్స్ ఎస్పీ చక్రవర్తి వెల్లడించిన వివరాల ప్రకారం.. పోలీసు యూనిఫాంలో ఎర్రచందనం స్మగ్లింగ్ చేస్తున్న మోస్ట్ వాంటెడ్ స్మగ్లర్ బ్రదర్స్ తిరుపతి ఎర్రచందనం టాస్క్ ఫోర్స్ పోలీసులకు ఎట్టకేలకు పట్టుకున్నాం. వివిధ జిల్లాల్లో దాదాపు 89 కేసులు ఉన్న ఈ స్మగ్లింగ్ సోదరులను కటకటాల వెనక్కు పంపారు. వారి నుంచి 31ఎర్రచందనం దుంగలు, ఆరు సెల్ ఫోన్లు, కారు స్వాధీనం చేసుకున్నట్లు తిరుపతి ఎర్రచందనం టాస్క్ ఫోర్స్ ఎస్పీ చక్రవర్తి తెలిపారు. కడప జిల్లా చాపాడు మండలానికి చెందిన షేక్ చెంపతిలాల్ బాషా ఎర్రచందనం స్మగ్లింగ్ పాల్పడుతున్నట్లు తెలిపారు. చాలా కాలం వీరి కోసం పోలీసులు గాలిస్తున్నారు

## భవంతి పైనుంచి పడి వలస కార్మికుడి మృతి

**ఏలూరు**

ఏలూరు జిల్లా దెందులూరు మండలం దెందులూరు గ్రామంలో స్వీట్ బేకరీలో రాజస్థాన్ నుండి వచ్చిన వలస కార్మికుడు మృతి మృతి చెందాడు. మృతుడు చెల్లి పెళ్లి కోసం వలస వచ్చినట్టుగా తోటి పని వారు చెప్తున్నారు. మంగళవారం ఉదయం రెండు గంటల ప్రాంతంలో జరిగిన ఘటన మేడపైన గోడ మీద కూర్చుని ఫోన్ మాట్లాడుతున్నాడు. నిద్రమత్తులో కాలుజారి ఒకటవ అంతస్తు నుంచి జారిపడి ప్రాణాలు కోల్పోయాడు. పోలీస్ దర్యాప్తు చేపట్టారు..

## యాదగిరిగుట్టలో బంద్ ప్రశాంతం

**యాదాద్రి**

యాదగిరి గుట్టలో మంగళవారం నాడు వ్యాపారస్తులు, స్థానికులు స్వచ్ఛంద బందు పాటించారు. స్థానికంగా ఉన్న ఆర్టీసీ బస్ స్టేషన్ ఇక్కడే యధావిధిగా కొనసాగించాలి. యాదాద్రి ఆలయానికి ఐఏఎస్ ఆఫీసర్ నీ ఈవోగా నియమించాలి అని డిమాండ్ చేసారు. యాదగిరిగుట్ట అభివృద్ధి పేరు చెప్పి స్థానిక ప్రజల బతుకులు ఆగం చేశారని ఆరోపించారు. బంద్ నేపథ్యంలో స్వచ్ఛందంగా అన్నీ షాపులు, హోటల్స్ మూసి వేసి నిరసన వ్యక్తం చేసారు.

## సుగూరు సర్పంచ్ భర్త పై దాడి

**మంత్రాలయం**

మండలం పరిధిలో సుగురు గ్రామంలో సర్పంచ్ శంకరమ్మ భర్త లక్ష్మయ్యపై బోయ తిమ్మారెడ్డి, నర్సారెడ్డి, వెంకటేష్ అనే వ్యక్తులు దాడి చేసినట్లు మంత్రాలయం ఎస్సై వేణుగోపాల్ రాజు తెలిపారు. ఆదివారం రాత్రి పాత కేసు విషయంలో మాటమాట పెరిగి ఘర్షణకు చోటు చేసుకుంది.దీంతో సర్పంచ్ భర్త లక్ష్మయ్య పై దాడి చేయడంతో గాయాలు పాలయ్యాయి. సోమవారం రాత్రి బోయ లక్ష్మయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు ముగ్గురిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## విధుల్లోనే ఆర్టీసీ కండక్టర్ మృతి



**గజ్వేల్**

ప్రజ్ఞాపూర్ డిపో కండక్టర్ భిక్షపతి విధుల్లోనే మృతి చెందాడు. అధికారుల వేధింపులు , డిఎం టార్గెట్ ఒత్తిడి తో కండక్టర్ భిక్షపతి మరణించినట్లు తోటి ఉద్యోగులు ఆరోపించారు. సోమవారం గజ్వేల్ టూ సంగారెడ్డి రూట్ లో చెకింగ్ అనంతరం బిక్షపతి పై టిసిఐ కేసు నమోదు చేసారు. దీంతో పని భారం తో బస్సులోనే కండక్టర్ భిక్షపతి గుండెపోటు తో మృతి చెందాడని వారు అంటున్నారు. కొద్దీ రోజులుగా ఆరోగ్యం బాగా లేకున్నా కండక్టర్ భిక్షపతి కి డిపోమేనేజర్ లీవ్ లు ఇవ్వలేదని అన్నారు.

## మెదడుకు పదను పెడితేనే సులువుగా ఉద్యోగ అవకాశాలు




**పెద్దపల్లి**

జిల్లా కేంద్రంలోని స్థానిక ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాలలో తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్( టాస్క్) వారి సహకారంతో ఫ్రంట్ అండ్ డెవలప్మెంట్ ఆన్ హెచ్ టీ ఎం ఎల్5 అండ్ ఎస్ ఎస్ ఎస్3 పై మూడు రోజుల వర్క్ షాప్ ముఖ్య అతిథుల చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి టాస్క్ రిసోర్స్ పర్సన్ అశోక్, సిరి చందనలు విద్యార్థులకు ఫ్రంట్ అండ్ డెవలప్మెంట్ అంశాలపై క్లుప్తంగా వివరించారు. ఈ సందర్భంగా కళాశాల అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ అశోక్ కుమార్, ప్రిన్సిపల్ డాక్టర్ మణి గణేష్ మాట్లాడుతూ తమ కళాశాల చైర్మన్ దాసరి ప్రశాంత్ రెడ్డి మార్గదర్శకంలో కార్యచరణలో కళాశాలలో చదువుతున్న ప్రతి ఒక్క విద్యార్థి ఉద్యోగ అవకాశాలు పొందడానికి ఇలాంటి కార్యక్రమాలు దోహదపడుతాయన్నారు. కళాశాలలో విద్యార్థుల కొరకు సెమినార్స్ వర్క్ షాప్స్ అందిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకాడమిక్ డైరెక్టర్ డాక్టర్ అశోక్ కుమార్, ప్రిన్సిపల్ డాక్టర్ మణి గణేష్, ఏవో సురేష్, రాజిరెడ్డి, టాస్క్ కోఆర్డినేటర్స్ డాక్టర్ ఆరిఫ్ ప్రభాకర్, సీనియర్ ఆధ్యాపకులు పాల్గొన్నారు.

# నవీన్ హత్య కేసులో సంచలన విషయాలు

**హైదరాబాద్ :**

ఇంజినీరింగ్ విద్యార్థి నవీన్ హత్య కేసులో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. పోలీసుల విచారణలో విస్తుపోయే అంశాలు తెలుస్తున్నాయి. తాజాగా.. ఈ కేసుకి సంబంధించి పోలీసులు సమర్పించిన రిమాండ్ రిపోర్టు ద్వారా మరిన్ని కీలక విషయాలు బయటపడ్డాయి. మూడు నెలల క్రితమే నవీన్ హత్యకు హరిహరకృష్ణ ప్లాన్ చేసినట్లుగా తేలింది. గెట్ టు గెదర్ పేరుతో జనవరి 16న హత్యకు ప్లాన్ చేయగా... వీలు కాకపోవడంతో ఫిబ్రవరి 17న హత్య చేసినట్లు వెల్లడైంది. అలాగే.. నవీన్ ను హత్య చేసిన విషయం... స్నేహితుడితో పాటు ప్రియురాలికి చెప్పినట్లు తెలిసింది. పోలీసులకి లొంగిపోవాలని ఆమె చెప్పినా వినకుండా వరంగల్ వెళ్లినట్లు వెల్లడైంది.రిమాండ్ రిపోర్ట్ ప్రకారం... "ఫిబ్రవరి 17న పెద్ద అంబర్ పేట్ వద్ద నవీన్, హరిహరకృష్ణ మద్యం సేవించారు. రాత్రి 12 గంటల సమయంలో యువతి ప్రేమ విషయంలో ఇద్దరి మధ్య గొడవ జరిగింది. ఈ క్రమంలోనే ఔటర్ రింగ్ రోడ్డు సమీపంలోని నిర్మానుష్య ప్రాంతంలో గొంతు నులిమి నవీన్ ని హత్య చేశాడు.. హరిహర కృష్ణ. ఆ తర్వాత శరీరం నుంచి తల, వేళ్లు, ఇతర భాగాలను వేరు చేశాడు. వాటిని ఓ బ్యాగులో వేసుకొని అక్కడి నుంచి పారిపోయాడు. బ్రాహ్మణపల్లికి చేరుకొని అక్కడ ఓ నిర్మానుష్య ప్రదేశంలో నవీన్ శరీర భాగాలున్న బ్యాగుని పడేశాడు. ఆ తర్వాత సమీపంలోనే ఉన్న స్నేహితుడి ఇంటికి చేరుకున్న హరిహరకృష్ణ.. అక్కడే స్నానం చేసి దుస్తులు మార్చుకున్నాడు. ఈ క్రమంలో.. నవీన్ ని హత్య చేసిన విషయం.. స్నేహితుడికి చెప్పాడు. ఇదే విషయాన్ని మరుసటి రోజు ప్రియురాలికి కూడా చెప్పాడు. ఫోన్ ని హైదరాబాద్ లోని తన నివాసంలోనే వదిలి... కోదాడ, ఖమ్మం, వైజాగ్ ప్రాంతాలలో రెండు రోజులు గడిపాడు. ఫిబ్రవరి 23న హైదరాబాద్ కు తిరిగి వచ్చి నవీన్ ని హత్య చేసిన విషయం తండ్రికి చెప్పాడు. ఫిబ్రవరి 24న మళ్లీ బ్రాహ్మణపల్లికి వెళ్లి... నవీన్ శరీర భాగాలను, ఆధారాలను తగలబెట్టాడు. అనంతరం... అబ్దుల్లాపూర్ మెట్ పోలీసులకి లొంగిపోయాడు" అని రిమాండ్ రిపోర్టులో పేర్కొన్నారు.నిందితుడు హరిహరకృష్ణకు హయత్ నగర్ కోర్టు 14 రోజుల రిమాండ్ విధించిన విషయం తెలిసిందే. దీంతో అతడిని చర్లపల్లి జైలుకి తరలించారు. కాగా... పోలీసులకి ఆధారాలు లభించకుండా ఎలా హత్య చేయాలో యూట్యూబ్ లో వీడియోలు చూసి తెలుసుకున్న హరిహరకృష్ణ.. హత్యకు ప్లాన్ చేసినట్లు సమాచారం. అందులో భాగంగానే హత్య సమయంలో చేతికి గ్లౌజులు వేసుకున్నట్లు తెలుస్తోంది. పోలీసులకి ఆధారాలు లభించవద్దనే.. నవీన్ శరీర భాగాలు సహా ఇతర ఆధారాలను తగలబెట్టాడు. పోలీసులకి లొంగిపోయే ముందు అతడు ఫోన్ లోని వాట్సాప్ చాటింగ్ ను, కాల్ డేటా మొత్తాన్ని డిలీట్ చేశాడు. అయితే... నవీన్, యువతి ఫోన్లో డేటా ద్వారా కొన్ని ఆధారాలను పోలీసులు సేకరించారు.తమ కుమారుడు చేసింది తప్పేనని.. అయితే నవీన్ ని తన కొడుకు ఒక్కడే చంపాడని అనుకోవడం లేదని .. హరిహరకృష్ణ తండ్రి పేరాల ప్రభాకర్ అన్నారు. నవీన్ తల్లిదండ్రులు, అతడి కుటుంబ సభ్యులకి క్షమాపణలు చెప్పారు. తన కుమారిడి దుశ్చర్య క్షమించరానిది అన్న ఆయన... అయితే ఈ హత్య తన కుమారుడు ఒక్కడి ద్వారా అయ్యే పని కాదని.. అతిడితో పాటు, యువతి, నవీన్ ఫోన్లను పరిశీలించాలని కోరారు. హత్యలో పాల్గొన్నవారందరినీ గుర్తించి చట్టపరంగా శిక్షించాలని కోరారు. తన కొడుకు ఇంట్లో ఉన్నప్పుడు రాత్రి సమయంలో టీవీలో వచ్చే సీఐడీ క్రైమ్ స్టోరీలు చూసేవాడని చెప్పారు. ఏదో క్రైమ్ సీరియల్స్ చూస్తున్నాడని అనుకునే వాళ్లమని.. కానీ ఇంత ఘోరం చేస్తాడని అనుకోలేదని వాపోయారు.

# అమాంతం పడిపోయిన పసుపు

**నిజామాబాద్ :**

పసుపు ధర అమాంతం పడిపోయింది. గతేడాదితో పొల్చితే ఏకంగా సగానికి రేటు పడిపోవడం రైతన్నలను తీవ్రంగా కలిచివేస్తోంది. గతేడాది ఈ సమయానికి 8,500 పలికిన క్వింటా ధర.. ప్రస్తుతం కేవలం రూ.4000-రూ.4200 పలుకుతోంది. మూలిగే నక్కపై తాటిపండు పడ్డట్టు.. ఈ యేడాది భారీ వర్షాల వల్ల పంట దిగుబడి తగ్గిపోయిందని దిగులు చెందుతున్న రైతులకు.. మార్కెట్ ధర తీవ్ర కలచి వేస్తోంది. ప్రస్తుతం నిజామాబాద్ మార్కెట్‌లో క్వింటాకు కేవలం రూ.5910 మాత్రమే పలకడం గమనార్హం. ఒక పసుపు డ్రమ్ము ఉడికించే వరకు రైతుకు అన్నీ ఖర్చులు కలుపుకుని రూ.3,700 అవుతుంటే.. మార్కెట్‌లో ప్రస్తుతం రూ.2,500 వరకు మాత్రమే వస్తోందని వాపోతున్నారు పసుపు రైతులు. డ్రమ్ముకు 12వందల రూపాయల వరకు నష్టపోతున్నామని, ఇకపై మెల్లిమెల్లిగా సాగు తగ్గిస్తామని అంటున్నారీ రైతులు. నిజామాబాద్ జిల్లాలో ఈ యేడాది 30 వేల ఎకరాల్లో పసుపు పంట సాగయ్యింది. సాధారణంగా 35 వేల ఎకరాల వరకు పంట సాగవ్వాల్సి ఉండగా.. గత మూడు, నాలుగు సంవత్సరాలుగా సాగు విస్తీర్ణం తగ్గుతూ వస్తోంది. అయితే ఈ యేడాది అధిక వర్షాలు రైతును నిండా ముంచాయి. అధిక వర్షాల వల్ల పంటలోకి నీరు చేరి దుంప తెగుళ్లు సోకాయి.ఈ ప్రభావం దిగుబడిపై కూడా పడింది. ఏదో విధంగా పంటను కాపాడుకుని తీరా మార్కెట్‌కు పంట తీసుకొస్తే.. ఇక్కడ ధరలు అమాంతం పడిపోయాయని వాపోతున్నారు రైతులు. ఇలా అయితే పంట ఎలా పండిచాలని ప్రశ్నిస్తున్నారు. పసుపు పంట సాగు విస్తీర్ణం రోజురోజుకూ పతనం అవుతున్నది. సాగు పరంగా ఇప్పటికే తగ్గుముఖం పట్టగా ఈసారి సీజన్‌లో దిగుబడులు సైతం నేలచూపులే చూస్తున్నాయి. ఆశించినంత పంట చేతికి రాకపోవడంతో రైతన్నలు నిరాశకు గురవుతున్నారు. పసుపు పంట ఎక్కువగా సాగయ్యే నిజామాబాద్ జిల్లాలో వచ్చే సాగు సీజన్‌లో తీవ్ర ప్రభావం చూపే అవకాశం నెలకొన్నది. గతంతో పోలిస్తే భారీగా పసుపు పంట సాగు విస్తీర్ణం పడిపోయే ప్రమాదం ఏర్పడింది. పసుపు బోర్డు హామీతో ఎంపీగా గెలిచిన అర్వింద్ ఈ అంశంపై కనీసం పట్టించుకోవడం లేదు. పైగా మద్దతు ధర ఊసే ఎత్తడం లేదు. పసుపు సాగు చేసిన రైతులకు తీవ్రమైన నష్టం సంభవిస్తున్నప్పటికీ కనీసం పట్టించుకోవడం లేదు. నిజామాబాద్ జిల్లాలో గతంలో ఏటా 50వేల ఎకరాల్లో పసుపు సాగు అయ్యేది. ధరల్లో వ్యత్యాసం మూలంగా కొంత కాలంగా విస్తీర్ణం తగ్గుతున్నది. నిర్మల్, జగిత్యాల జిల్లాల్లోనూ ఇదే పరిస్థితి నెలకొనడంతో అక్కడి నుంచి మార్కెట్‌కు వస్తున్న పసుపు తక్కువే కనిపిస్తోంది. తెగుళ్లతో ఈ ఏడాది దిగుబడి భారీగా తగ్గింది. ఇందుకు భారీ వర్షాలే కారణం. ఏకధాటి వానల మూలంగా పసుపు పంట దిగుబడిపై తీవ్రంగా ప్రభావం చూపింది. ప్రతి సంవత్సరం పసుపు ఎకరా కు 20 నుంచి 30 క్వింటాళ్ల మధ్య దిగుబడులు వస్తుండగా ఈసారి 10 నుంచి 20 క్వింటాళ్ల మధ్యనే పరిమితం అవుతున్నది. దుంపకుళ్లు తెగుళ్లతో ఉత్పత్తి ఆశించిన స్థాయిలో లేకుండా పోయింది.పసుపు పంటకు అంటుకున్న తెగుళ్ల మూలంగా లాభం ఎక్కువగా రాకపోగా ఖర్చు మాత్రం భారీగానే అవుతున్నది. పసుపు రైతులు అనేక సవాళ్లను ఎదుర్కొంటూ పసుపు పంటను సాగు చేస్తున్నారు. గ్రామాల్లో పసుపు ఉడికించి ఆరబెట్టి మార్కెట్‌కు తెచ్చి అమ్మకాలు చేయడం ద్వారా ఎకరాకు రూ.వేలల్లో వెచ్చించాల్సి వస్తున్నది. పసుపు సాగు ప్రారంభం నుంచి ముగింపు వరకు ప్రాసెసింగ్ కోసం ఎకరానికి రూ.1.20లక్షలు వెచ్చించాల్సి వస్తున్నదని రైతులు చెబుతున్నారు. కనీసం పెట్టుబడి పైసలైనా చేతికి వస్తాయా? రాదా? అన్న ఆందోళనలో పసుపు రైతులు కొట్టుమిట్టాడుతున్నారు. మార్కెట్‌కు పసుపు పంట రాక మొదలవుతుందో లేదో నిజామాబాద్ లోక్‌సభ సభ్యుడు ధర్మపురి అర్వింద్ గత మూడేండ్లుగా నోటికొచ్చిన ప్రకటనలు చేసేది. వాస్తవానికి భిన్నంగా ప్రకటనలు చేసి రైతులను మాయ చేసేది. నిజామాబాద్ మార్కెట్లో రూ.5వేలు కూడా ధర పలకని సమయంలో రూ.10వేలు పలికినట్లుగా చిత్రీకరించి రైతులను మభ్యపెట్టేది. ఇదంతా రైతులు గ్రహించడంతో అసంబద్ధ ప్రకటనలు చేయడానికి ఎంపీ జంకుతున్నాడు. అంతేకాదు ఏటా మార్కెట్లో పరిస్థితులు చేజారుతున్నాయి. మద్దతు ధర అన్నది తగ్గడమే తప్ప పెరగడం కనిపించడం లేదు. 2019 ఎన్నికల్లో పసుపు బోర్డుతో పాటు మద్దతు ధర హామీని సైతం అర్వింద్ ఇచ్చాడు. ఇప్పటి వరకు ఈ అంశంపై నోరు విప్పేందుకు బీజేపీ ఎంపీ ఇష్ట పడడం లేదు. పసుపు బోర్డుకు ప్రత్యామ్నాయం అంటూ స్పైసెస్ బోర్డు ఎక్స్‌టెన్షన్ ఆఫీస్‌ను చూపించి మమ అనిపించేది. మద్దతు ధర విషయంలో కేంద్రం అడుగడుగునా వైఫల్యం కనిపిస్తుండడంతో చేసేది లేక మిన్నకుండిపోతున్నాడు. పసుపు పంట అంశాన్ని గాలికి వదిలేసి లేనిపోని డాంభికాలతో ఎంపీ కాలం గడుపుతున్నాడు.

# అమ్మకానికి సర్కార్ భూములు

**హైదరాబాద్:**

ప్రభుత్వ ఆదాయం కోసం భూముల అమ్మకాన్ని సర్కారు ప్రత్యమ్నాయ మార్గంగా ఎంచుకుంటున్నది. ఈ ఏడాది రాష్ట్ర ప్రభుత్వానికి ఆదాయ వనరులు చాలా సంక్లిష్టంగా మారడంతో భూములపై కన్నేసింది. గతంలో ఎన్నడూ లేనంతగా ఆదాయ వనరుల సమీకరణకోసమే ఏకంగా ఒక మంత్రివర్గ ఉప సంఘాన్ని ఏర్పాటు చేసింది. రిజర్వు బ్యాంకు ద్వారా స్టేట్ డెవలప్‌మెంట్ కోసం లోన్ల రూపంలో అప్పులు అవసరానికి తగినంతగా పుడతాయనే ఆశలూ రాష్ట్ర ప్రభుత్వానికి లేవు. కేంద్ర ప్రభుత్వం నుంచి గ్రాంట్లు, ఆర్థిక సాయం అందుతుందన్న నమ్మకమూ లేదు. ఇక ప్రభుత్వరంగ సంస్థలు, వివిధ కార్పొరేషన్ల ద్వారా కూడా ఆశించిన స్థాయిలో రుణాలు వస్తాయనే భరోసా లేదు. దీంతో స్వీయ ఆదాయమే ఏకైక మార్గంగా ప్రభుత్వం ఎంచుకున్నది. ఈ ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నందున విద్యుత్, ఆర్టీసీ చార్జీలను పెంచడానికి ప్రభుత్వం సాహసించే అవకాశం లేదు.స్పెషల్ ఎకానమిక్ జోన్లకు గతంలో ఇచ్చిన భూములు వినియోగంలో లేకుండా కంపెనీల పేర్లతో ఉంటే.. వాటికి నోటీసులు జారీచేసి ఆ భూములను తిరిగి స్వాధీనం చేసుకోవాలని ఆలోచిస్తున్నది. జిల్లాలవారీగా గుర్తించిన భూములు, వాటి మార్కెట్ ధర, ఏ మేరకు ఆర్థిక వనరులు సమకూరుతాయో అంచనా వేసి ప్రభుత్వానికి ఏ మేరకు ఆదాయం వస్తుందో త్వరలో లెక్కలు తేల్చనున్నది.ఐడెంటిఫికేషన్, అసెస్‌మెంట్ ప్రక్రియ వీలైనంత తొందరగా పూర్తయితే ఆ తర్వాత ఆరు నెలల వ్యవధిలో ఆ భూములను అమ్మి నిధులను రెడీ చేసుకోవాలని ప్రణాళికలను రూపొందించుకున్నది. తెలంగాణ స్టేట్ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్‌కు చెందిన భూములు గతంలో పలు పరిశ్రమలకు ఇచ్చినా అవి వినియోగంలో లేకపోతే వాటిని తిరిగి తీసుకుని ఎక్కువ ధరకు విక్రయించే ఆలోచనలోనూ ప్రభుత్వం ఉన్నది. ఒకవైపు కొత్త పరిశ్రమల స్థాపనకు వివిధ దేశాల కంపెనీలతో అవగాహనా ఒప్పందాలు కుదుర్చుకుంటూ పెట్టుబడులను ఆకర్షిస్తున్నప్పటికీ అదే సమయంలో ఇండస్ట్రియల్ పార్కుల్లో నిరుపయోగంగా ఉన్న భూములను స్వాధీనం చేసుకుని విక్రయించాలని భావిస్తున్నది.ఎక్కడెక్కడ ప్రభుత్వ భూములున్నాయో గుర్తించి వాటిని అమ్మేయడం ద్వారా నిధులను సమకూర్చుకోవడమే ప్రధాన టాస్కుగా పెట్టుకున్నది. రాష్ట్రవ్యాప్తంగా ఎక్కువ ధర పలికే భూములు ఏయే జిల్లాల్లో ఉన్నాయో గుర్తించే ప్రక్రియకు శ్రీకారం చుట్టింది. దేవాదాయ, వక్ఫ్ భూములపై ఎలాగూ ప్రభుత్వానికి ఎలాంటి అజమాయిషీ ఉండదు కాబట్టి అవి మినహా అసైన్డ్ లాండ్స్ సహా మొత్తం సర్కారు భూములను అమ్మేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది.ఇప్పటికే హెచ్ఎండీఏ భూముల విక్రయంపై సీరియస్‌గా దృష్టి పెట్టిన ప్రభుత్వం ఇప్పుడు ఔటర్ రింగు రోడ్డు, రీజినల్ రింగు రోడ్డు, కమర్షియల్ ప్రాంతాలు, జాతీయ రహదారులను ఆనుకుని ఉన్న గ్రామాలు, జిల్లా కేంద్రాలతో పాటు ప్రధాన పట్టణాల్లో ప్రభుత్వ భూములతో పాటు ఎక్కడెక్కడ సర్కారుకు విలువైన భూములున్నాయో లెక్కలు తీసి వాటిని అమ్మేయడంపై దృష్టి సారించింది.భూములను ప్రభుత్వం తీసుకుని విక్రయించేందుకు ఉన్న లీగల్ చిక్కులపై అధ్యయనం చేస్తూనే ప్రభుత్వపరంగా అవసరమైన అనుమతులను వెంటవెంటనే క్లియర్ చేసేలా ఉన్నతాధికారులకు ఇప్పటికే సర్కారు నుంచి మౌఖిక ఆదేశాలు జారీ అయ్యాయి. ఏ కోర్టుల్లో భూములు వివాదాల్లో ఉన్నాయో గుర్తించి ప్రభుత్వపరంగా అఫిడవిట్ లాంటివి సమర్పించడం వల్ల అవి కొలిక్కి వచ్చే పరిస్థితి ఉంటే ఆ పనులను సత్వరం పూర్తి చేయాలని ప్రభుత్వం భావిస్తున్నది. ప్రభుత్వం వైపు నుంచి ఏం చేస్తే పెండింగ్ కేసులకు పరిష్కారం దొరుకుతుందోనని న్యాయశాఖ ద్వారా అభిప్రాయాలను సేకరిస్తున్నది. మొత్తం ఎన్ని కోర్టుల్లో ప్రభుత్వ భూములకు సంబంధించిన పిటిషన్లు పెండింగ్‌లో ఉన్నాయో త్వరలోనే లెక్క తీయనున్నది.

# బిజెపి అధికారంలోకి రావడం ఖాయం

**కమాన్ పూర్**




రామగిరి మండలం సెంటనరీ కాలనీలో రాష్ట్ర బిజెపి ఆదేశాల మేరకు కార్నర్ మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పెద్దపల్లి పార్లమెంట్ కన్వీనర్ మల్లికార్జున మాట్లాడుతూ రాబోయే రోజుల్లో భారతీయ జనతా పార్టీని అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా బిజెపి ప్రతి గ్రామంలో బూతు స్థాయి సమావేశాలు ఏర్పాటు చేసి పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఏ ఒక్క వర్గం కూడా సంతోషంగా లేదని భారతదేశంలోనే అవినీతి రాష్ట్రంగా ముద్రపడ్డదని ఒక కుటుంబం చేతిలో నడుస్తుందని అన్నారు బిజెపి అధికారంలోకి వస్తే కోల్ ఇండియా వేతనాలు ఉండడానికి క్వాటర్స్ ఉచిత వైద్యం కుటుంబానికి సింగరేణి యాజమాన్యం ద్వారా ఇప్పిస్తామని అన్నారు మరియు మీ యొక్క సమస్యలు జాతీయ కార్యవర్గ సభ్యుడు వివేక్ వెంకటస్వామి దృష్టికి తీసుకెళ్తానని ఈ కార్యక్రమంలో రామగిరి మండల బీజేపీ ఇంచార్జ్ మాజీ ఎంపీటీసీ ఫోరమ్ అధ్యక్షులు మోలుమూరి శ్రీనివాస్,శక్తి కేంద్రం ఇంచార్జ్ మెరుగు శ్రీకాంత్,మంథని నియోజకవర్గం ఐటీ సెల్ జాయింట్ కన్వీనర్ తొట్ల రాజు,మండల నాయకులు కుంట చక్రి, తీగల శ్రీధర్ తదితరులు పాలుగోన్నారు.

# బీజేపీ, బీఆర్ఎస్ అవిభక్త కవలలు..

**భూపాలపల్లి**



తొమ్మిదేళ్ల పాలనలో బీజేపీ, బీఆర్ఎస్ అవిభక్త కవలల్లా కలిసి ఉన్నారని, కానీ ఇప్పుడు ప్రజల ముందు వేరుగా ఉన్నట్లు చూపే ప్రయత్నం చేస్తున్నారని టీపీసీసీ సభ్యులు ఎనుముల రేవంత్ రెడ్డి ఫైర్ అయ్యారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో హాత్ సే హాత్ జోడో పాదయాత్రలో భాగంగా మంగళవారం ఉదయం ఐఎన్టీయూసీ ఆధ్వర్యంలో కేటీకే 5 ఇంక్లైన్ వద్ద ఏర్పాటు చేసిన గేట్ మీటింగ్ లో వారు కార్మికులను ఉద్దేశించి మాట్లాడారు. మోడీ నిర్ణయాలన్నింటికీ కేసీఆర్ సహకరించారన్నారు. ఆనాటి తెలంగాణ ఉద్యమంలో సింగరేణి, ఆర్టీసీ, విద్యుత్ శాఖ కార్మికుల పాత్ర ఎంతో కీలకమైందన్నారు. సకల జనుల సమ్మెకు సైరన్ ఊది కార్మికులు నడుం బిగించాకనే తెలంగాణ రాష్ట్రం వచ్చిందన్నారు. బొగ్గుగని కార్మిక సంఘానికి కవిత, ఆర్టీసి కార్మిక సంఘానికి హరీష్ గౌరవ అధ్యక్షులుగా ఉన్నా కార్మిక సంఘాలను కూడా వారి కుటుంబమే గుతాధిపత్యం చేసి అధికారంలో కొనసాగుతున్నారన్నారు. సీఎం కూతురే గౌరవ అధ్యక్షురాలుగా ఉన్నా బొగ్గు గని కార్మికుల సమస్యలు పరిష్కరించడం లేదని విమర్శించారు. వేలాది కోట్లు కొల్లగట్టడానికే తప్ప.. కార్మికుల సమస్యలు తీర్చడానికి కేసీఆర్ కుటుంబం ప్రయత్నించడం లేదన్నారు. ప్రజా వ్యతిరేకత చూసి భయంతో బీజేపీ, బీఆర్ఎస్ వేరుగా ఉన్నామని చూపే ప్రయత్నం చేస్తున్నారన్నారు. తాడిచర్ల మైన్ ను కేసీఆర్ ఎవరికి అప్పగించారు. తాడిచర్ల మైన్ లో కేసీఆర్ కుటుంబం వాటా ఎంత అని ప్రశ్నించారు. ఒరిస్సాలో ఉన్న కోల్ మైన్ ను ఆదానికి అమ్మేస్తే? దానిపై కాంగ్రెస్ ఎంపీలం కొట్లాడామని అన్నారు. అందుకే నైని కోల్ మైన్ అమ్మకం ఆగిపోయిందన్నారు. ప్రతిమా శ్రీనివాస్ కు లాభం చేకూర్చేందుకు కేసీఆర్ ఈ ఒప్పందానికి సహకరించింది వాస్తవం కాదా అని ప్రశ్నించారు.

# అనుమానాస్పద స్థితిలో మోటార్ సైకిల్ దగ్ధం

**సామర్లకోట**



సామర్లకోట పట్టణం బళ్ల మార్కెట్ సమీపంలోని భీమవరంపేటలో సోమవారం అర్ధరాత్రి దాటిన సమయంలో అనుమానాస్పద స్థితిలో ఒక మోటార్ సైకిల్ దగ్ధమయింది. మోటార్ సైకిల్ లో ఉంచిన రూ. 50 వేలు నగదు కాలి బూడిదయింది. బాధితుడు దూలపల్లి రాజు అందించిన వివరాలు ప్రకారం సోమవారం సాయంత్రం ప్రైవేట్ ఉద్యోగ విధులలో భాగంగా ఊరు వెళ్లి వచ్చిన రాజు తన ఇంటి వద్ద ఎప్పటి మాదిరిగానే మోటార్ సైకిల్ ను పార్క్ చేసి రాత్రి ఇంట్లో నిద్రపోతున్నాడు. అయితే రాత్రి 12 గంటల సమయంలో పక్కింటి వ్యక్తి వచ్చి మోటార్ సైకిల్ కాలిపోతున్నట్టు సమాచారం అందించారన్నారు. దానితో బయటకు వచ్చి చూడగా అప్పటికే మోటార్ సైకిల్ పూర్తిగా దగ్ధమైందన్నారు. అయితే మోటర్ సైకిల్ లోనే సీట్ కింద గల డిక్కీలో తమ ఓనర్ కు చెందిన రూ. 50వేల రూపాయలు నగదు బ్యాగ్ తో ఉంచి తాళం వేసినట్టు ఆయన చెప్పారు. ఆ నగదు మొత్తం పూర్తిగా దగ్ధమైందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో పక్కనే ఉన్న మరో మోపెడ్ మోటార్ సైకిల్ కూడా పాక్షికంగా దద్ధమైనట్టు వారు చెప్పారు. అయితే ఈ ప్రమాదానికి సంబంధించి తనకు ఎవరి మీద ఎలాంటి అనుమానాలు లేవన్నారు. స్థానిక పోలీసులకు బాధితుడు రాజు ఫిర్యాదు చేసామన్నారు. అయితే ఈ ప్రమాదానికి గల కారణాలు ఏమిటో తెలుసుకునేందుకు కేసు నమోదు చేసి స్థానిక పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# అబద్దాలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న మాజీ ఎమ్మెల్యే

**పెద్దపల్లి**




నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక మాజీ ఎమ్మెల్యే విజయరమణారావు అబద్దాలతో ప్రజలను తప్పుదోవ పట్టించేలా అరోపణలు చేయడం సిగ్గుచేటని బిఆర్ఎస్ కౌన్సిలర్లు ధ్వజమెత్తారు. ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కౌన్సిలర్లు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ, మాజీ ఎమ్మెల్యే విజయరమణారావు ఇంటింటికి అబద్దాలు ప్రచారం చేస్తున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా కేంద్రంలోని కూరగాయల మార్కెటును మరోచోటికి తరలించి, మార్కెట్ స్థలాన్ని కబ్జా చేయాలని ప్రయత్నిస్తున్నట్లు ఆరోపించడం ఆయన సిగ్గుమాలిన రాజకీయానికి నిదర్శనమన్నారు. రూ.5కోట్లతో ఆధునిక మార్కెట్ నిర్మించడానికి ప్రణాళికలు సిద్ధమయ్యాయని, అదేవిధంగా పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా రూ.2కోట్ల నిధులను వెచ్చించి వ్యవసాయ మార్కెట్ వద్ద వెజ్, నాన్ వెజ్ మార్కెట్ నిర్మాణానికి శంఖుస్థాపన సైతం పూర్తయ్యిందని తెలిపారు. తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో చేసిన పనులను చెప్పుకోవాల్సిన విజయరమణారావు, అది మరిచిపోయి ప్రస్తుత ఎమ్మెల్యే దాసరిపై చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో కౌన్సిలర్లు ఉప్పు రాజు, ఇల్లందుల క్రిష్ణమూర్తి, లైశెట్టి బిక్షపతి, పూదరి చంద్రశేఖర్, పెంచాల శ్రీధర్, పాగాల శ్రీకాంత్ సోని, జావిద్, సాబీర్ ఖాన్, ఖదీర్ ఖాన్, బొంకూరి మధు, తదితరులు పాల్గొన్నారు.

## జగ్గయ్యపేట మున్సిపల్ అత్యవసర కౌన్సిల్స్ భేటీ రసాభాస

**జగ్గయ్యపేట**

జగ్గయ్యపేట మున్సిపల్ అత్యవసర కౌన్సిల్స్ సమావేశం రసాభాస గా మారింది. స్థానిక ట బస్టాండ్ ఆవరణలో గ్రీనరీ డెవలప్మెంట్ కోసం తీసుకున్న ప్రదేశంలో నాయకుల విగ్రహాలను పెట్టడం సరికాదని టీడీపీ కౌన్సిలర్లు వాదించారు. ఎటువంటి పరిమిషన్ లేకుండా కౌన్సిల్ ఆమోదం కూడా లేకుండా రాత్రికి రాత్రే విగ్రహాలని పెట్టడం సరికాదు అని వారు పోడియం ముందు బైఠాయించారు. దాంతో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర టిడిపి కౌన్సిలర్లను నెల రోజులు పాటు సస్పెండ్ చేసారు. మాట వినకపోవడంతో చైర్మన్, పోలీసులకు కి ఫోన్ చేసారు. పోలీసులు వచ్చి 13 మంది టీడీపీ కౌన్సిలర్లను అదుపులోకి తీసుకొని స్టేషన్ కు తరలించారు.

## వైజ్ఞానిక ప్రదర్శనలతో శాస్త్రీయ దృక్పథం పెరుగుతోంది ...!

**బ్రాహ్మణ కొట్కూర్**

వైజ్ఞానిక ప్రదర్శనలతో విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథం పెరుగుతుందని నందికొట్కూరు మండల ఎంఈవో పేర్కొన్నారు. మంగళవారం జిల్లా పరిషత్ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని, వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. వైజ్ఞానిక ప్రదర్శనకు ముఖ్యఅతిథిగా ఎంఈవో పాల్గొని ప్రదర్శనను తిలకించారు. వైజ్ఞానిక ప్రదర్శన వల్ల విద్యార్థులకు ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి అన్నారు. ఈ పాఠశాలలో నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శన అందరిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ఎంఈవో తో పాటు స్కూల్ హెచ్ఎం తిమ్మయ్య, ఉపాధ్యాయులు, పాఠశాల కమిటీ చైర్మన్, తదితరులు పాల్గొన్నారు.

## రిపోర్టర్ల పై కేసులను తక్షణమే ఉపసంహరించుకోవాలి

**కడప**

శ్రీ సత్య సాయి జిల్లా కదిరిలో నలుగురు రిపోర్టర్ల పై పోలీసులు పెట్టిన అక్రమ కేసులను తక్షణమే ఉపసంహరించాలని సిఐటియు జిల్లా అధ్యక్షుడు కామనురు. శ్రీనువాసులురెడ్డి ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. కదిరి పట్టణంలో రెండు రోజుల క్రితం జరిగిన హింసాత్మక ఘటనలు, అనంతరం చోటు చేసుకున్న పరిణామాలను కవర్ చేస్తున్న విలేఖర్ల పై పోలీసులు తప్పుడు కేసులు పెట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ప్రకటన లో పేర్కొన్నారు. మహిళ కౌన్సిలర్ పై సీఐ తమ్మిశెట్టి మధు వ్యాఖ్యల కు నిరసన తెలపడానికి వెళ్లిన మహిళలపై లాఠీ ఛార్జ్ జరిగిన ఘటన కవర్ చేస్తున్న మీడియా ప్రతినిధులపై దుర్భాషలాడుతూ దాడి చేయడమే కాకుండా పోలీస్ కేసులను నమోదు చేయడం దుర్మార్గమని తెలిపారు. రిపోర్టర్ల నుంచి సెల్ ఫోన్లు లాక్కొని, దాడికి పాల్పడిన పోలీసులపై తక్షణమే కేసులు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సీఐ వ్యవహారం పై ఉన్నతాధికారులు స్పందించాలని కోరారు. కదిరిలో మీడియా ప్రతినిధులపై పెట్టిన కేసులను ఉపసంహరించుకోకపోతే , రిపోర్టర్ల చేయు ఆందోళన కార్యక్రమాలు సిఐటియు సంపూర్ణ మద్దతు ఉంటుందని అన్నారు.

## ఈవీఎంల భద్రతకు పటిష్ట చర్యలు

**కాకినాడ**

ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ల (ఈవీఎం) భద్రతకు పటిష్ట చర్యలు తీసుకోవాలని కాకినాడ జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా ఎన్నికలు, రెవెన్యూ తదితర శాఖల అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ వద్ద ఉన్న ఈవీఎం, వీవీప్యాట్ గోదామును జిల్లా కలెక్టరు డా. కృతికా శుక్లా..రెవెన్యూ, ఎన్నికలు, పోలీసు, అగ్నిమాపక శాఖల అధికారులతో కలిసి తనిఖీ చేశారు. ఈవీఎంల రక్షణ, భద్రతకు సంబంధించి చేపడుతున్న ఏర్పాట్లను పరిశీలించి, అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ కృతికా శుక్లా మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం మార్గనిర్దేశాల మేరకు ఎప్పటికప్పుడు ఈవీఎం, వీవీ ప్యాట్ గోదామును క్షుణ్ణంగా తనిఖీ చేసి, సమగ్ర నివేదికను పంపిస్తున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో కాకినాడ పట్టణ తహసీల్దార్ పీవీ సీతాపతి రావు, పట్టణ, కలెక్టరేట్ ఎన్నికల డిప్యూటీ తహసీల్దార్లు లక్ష్మీప్రసన్న, ఎం.జగన్నాథం తదితరులు పాల్గొన్నారు.

## ఎంసెట్ నోటిఫికేషన్ విడుదల

**హైదరాబాద్,**

తెలంగాణ రాష్ట్ర ఇంజనీరింగ్ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ నోటిఫికేషన్‌ను ఫిబ్రవరి 27న ఉన్నత విద్యా మండలి విడుదల చేసింది. ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ మర్చి 2 నుంచి ప్రారంభమవుతుంది. పాలిటెక్నిక్, బీఎస్సీ మ్యాథ్స్ పూర్తిచేసిన విద్యార్థులు లేటరల్ ఎంట్రీ ద్వారా నేరుగా బీటెక్, బీఫార్మసీలో ప్రవేశాలకు ప్రతి యేటా ఈసెట్‌ను నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఈ ఏడాది ఈసెట్‌కు దరఖాస్తు రుసుం ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులకు రూ. 500, ఇతరులకు రూ. 900గా నిర్ణయించారు. ఆసక్తి కలిగిన విద్యార్థులు అధికారిక వెబ్‌సైట్ లో ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకోవచ్చని ఆర్ లింబాద్రి సూచించారు.

# మార్చ్ 3 నుంచి ధర్మపురి నర్సన్న బ్రహ్మోత్సవాలు..

**ధర్మపురి**



కొబ్బరి బెల్లాలివిగో నారసయ్య.. కోటి దండాలయ్యో నారసయ్య.. నీ క్షేత్రానికి వస్తున్నామయ్యో నారసయ్య.. గండాలు కడతేర్చయ్యో నారసయ్య..' అంటూ భక్తులు ప్రతి నిత్యం ధర్మపురి క్షేత్రానికి వస్తూ ఉంటారు. జగిత్యాల జిల్లా కేంద్రానికి 29 కిలోమీటర్లు, కరీంనగర్ నుంచి 70 కిలోమీటర్ల దూరాన గోదావరి తీరాన ఉన్న ధర్మపురి క్షేత్రం దక్షిణ భారతదేశంలోని 108 దివ్యక్షేత్రాలలో ఒక మహాపుణ్య క్షేత్రం. ప్రధానంగా శ్రీలక్ష్మీనర్సింహస్వామి, శ్రీరామలింగేశ్వరస్వామి ఆలయాలు, మసీదులు పక్కపక్కనే ఉండి వైష్ణవ, శైవ, ముస్లిం మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తున్నాయి. ఈ క్షేత్రంలో శ్రీబ్రహ్మదేవుడు, విష్ణు స్వరూపుడు అయిన శ్రీలక్ష్మీనారసింహస్వామి, శ్రీరామలింగేశ్వరస్వామి ఆలయాలు ఉన్నాయి. బ్రహ్మ, విష్ణు, మహేశ్వరుడు ముగ్గురూ కొలువు దీరిన ఈ క్షేత్రాన్ని త్రిమూర్తి క్షేత్రమని కూడా పిలుస్తారు. ఈ ఆలయ ప్రాంగణంలో భారత దేశంలో ఎక్కడాలేని విధంగా శ్రీయమధర్మరాజు ఆలయం ఉంది. ధర్మపురికి వచ్చిన వారికి యమపురి ఉండదు అనే నానుడి కూడా ఉంది. ఈ ధర్మపురి ఆలయం ఇప్పుడు బ్రహ్మోత్సవాలకు ముస్తాబవుతోంది. పాల్గుణ మాస శుద్ధ ఏకాదశి రోజు అనగా మార్చి 3 నుంచి 15 వరకు ధర్మపురి లక్ష్మీనర్సింహస్వామి వారి బ్రహ్మోత్సవాలు నిర్వహించేందుకు ఆలయ సిబ్బంది ఏర్పాట్లు చేస్తున్నారు. రాజగోపురాలకు రంగులు వేసి విద్యుద్దీపాలతో అలంకరించారు. మార్చి 3 నుంచి కార్యక్రమాలుమార్చి 3న ఉదయం 11గంటలకు యజ్ఞాచార్యుల ఆహ్వానం, వాసుదేవ, పుణ్యాహవచనం, అంకురార్పణ, పుట్ట బంగారం తేవడం మొదలగు కార్యక్రమాలు,మార్చి 4న సాయంత్రం 6 గంటలకు స్వామి వార్ల కల్యాణోత్సవం,మార్చి 5న రాత్రి 7గంటలకు శ్రీలక్ష్మీనర్సింహస్వామి వార్ల ఊరేగింపు సేవ,మార్చి 6న రాత్రి 7గంటలకు శ్రీవేంకటేశ్వరస్వామివార్ల ఊరేగింపు సేవ,మార్చి 7న మధ్యాహ్నం 3గంటలకు తెప్పోత్సవం, డోలోత్సవం, మార్చి 8న కోనేరులో శ్రీకొత్త(ఉగ్ర) లక్ష్మీనర్సింహస్వామి వారి తెప్పోత్సవం, డోలోత్సవం,మార్చి 9న వ కోనేరులో శ్రీవేంకటేశ్వరస్వామివార్ల తెప్పోత్సవం, డోలోత్సవం, శ్రీలక్ష్మీనర్సింహ స్వామి వార్ల దక్షిణ దిగ్యాత్ర,మార్చి 10న ఉత్తర దిగ్యాత్ర,మార్చి 11న శ్రీవేంకటేశ్వర స్వామివారి దక్షిణ, ఉత్తర దిగ్యాత్రలు, రాత్రి 8గంటలకు దోపోత్సవం,మార్చి 12న పూర్ణాహుతి, 3గంటలకు రథోత్సవం, 7గంటలకు చక్రతీర్థం, శ్రీయోగా లక్ష్మీనర్సింహస్వామి వారి పుష్పయాగం,మార్చి 13న రాత్రి 7గంటలకు శ్రీ వేంకటేశ్వరస్వామి పుష్పయాగం, రాత్రి 9గంటలకు యోగా లక్ష్మీనర్సింహస్వామి వారి ఏకాంతోత్సవం,మార్చి 14న రాత్రి 7గంటలకు శ్రీఉగ్ర నర్సింహస్వామి వారి పుష్పయాగం, రాత్రి 9గంటలకు శ్రీవేంకటేశ్వరస్వామి వారి ఏకాంతోత్సవం,మార్చి 15న రాత్రి 9గంటలకు శ్రీ ఉగ్రనారసింహస్వామి వారి ఏకాంతోత్సవ కార్యక్రమాలు ఉంటాయి.

# నందవరంలో ఘనంగా టైలర్స్ దినోత్సవ వేడుకలు

**నందవరం**




ప్రాచీన కాలంలో ఆనాటి సమాజంలో ఒక వెలుగు వెలిగిన దర్జీలు నేటి ఆధునిక సమాజంలో చాలా దుర్భర పరిస్థితులను ఎదుర్కొంటున్నారని కావున ప్రభుత్వం దర్జీలను ఆదుకోవాలని నందవరం మండల టైలర్ అసోసియేషన్ అధ్యక్షులు టైలర్ వలి తెలియజేశారు .ముందుగా నందవరం మండల టైలర్ అసోసియేషన్ తరపున కేక్ కట్ చేసి ఒకరికొకరు మిఠాయిలు పంచుకొని శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. అనంతరం నందవరంలో సీనియర్ టైలర్ ఇస్మాయిల్ ను నందవరం మండల ట్రైలర్ అసోసియేషన్ అధ్యక్షులు టైలర్ వలి శాలువా ,పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పదిమంది టైలర్స్ కు ఉచితంగా కత్తెరలు , టేపులు అందజేశారు. మంగళవారం మండల కేంద్రమైన నందవరం నందవరం మండల అసోసియేషన్ ఆధ్వర్యంలో టైలర్స్ దినోత్సవ వేడుకలు నిర్వహించారు .ఈ సందర్భంగా నందవరం మండల టైలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు టైలర్ వలి మాట్లాడుతూ ఈ ఆధునిక కాలంలో ప్రజలకు ఆధునిక యంత్రాల ద్వారా తయారైనటువంటి రెడీమేడ్ దుస్తులు మార్కెట్లోకి రావడంతో వాటి మీద ఆకర్షితులయ్యారు. దీంతో సాధారణ దర్జీల పరిస్థితి చాలా దుర్భరంగా మారిందన్నారు .కావున ప్రభుత్వము ఇప్పటికే అర్హులైన వారికి పదివేల రూపాయలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇది ఏమాత్రం దర్జీల పరిస్థితికి సరిపోదన్నారు. అంతరించిపోతున్న దర్జీలను ప్రభుత్వం ఆదుకోవాల్సిన ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో నందవరం మండల టైలర్ అసోసియేషన్ అధ్యక్షులు టైలర్ వలి, శశికళ, కైరున్ ఏసమ్మ ఏసేపు వీరేష్ ఇస్మాయిల్ ,చాంద్ భాషా, డానియల్ ,షేక్షావలి, లక్ష్మన్న, ఈరన్న (పూలచింత) వెంకటేశ్వర్లు ,చాకలి వీరేష్ , దానమయ్య శమంతకమణి లక్ష్మీ ,మల్లీశ్వరి,నజమున్నిసా, పర్వీన్ ,జ్యోతి ,గోవిందమ్మ , తదితరులు పాల్గొన్నారు .

# సర్ సివి రామన్ సేవలు ఎంతో చారిత్రాత్మకమైనవి

**కరీంనగర్**



"భారతరత్న" నోబల్ అవార్డ్ గ్రహీత సర్.సి.వి.రామన్ సేవలు ఎంతో చారిత్రాత్మకమైనవని, విశిష్టమైనవని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి నరేందర్ రెడ్డి అన్నారు. కరీంనగర్ లోని వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ స్కూల్ ఆఫ్ జెన్నెక్స్ట్ జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. అల్ఫోర్స్ ఎడ్యూ ఎక్సెలెన్స్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డా.వి నరేందర్ రెడ్డి హాజరయ్యారు. సి.వి. రామన్ గారి చిత్రపటానికి ఘనంగా పుష్పాంజలి ఘటించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సి.వి. రామన్ చిన్నతనం నుండే వైజ్ఞానిక శాస్త్రంలో గొప్ప విషయాలను కనుగొన్నారని అద్భుతంగా రాణించారని అన్నారు. తనదైన శైలితో విభిన్నమైన ఆలోచనలతో వెలుగుకి సంబంధించిన పరిశోధనలు చేసారని చెప్పారు. నేటికి వారి సలహాలు సూచనలు పలు దేశాలలో ఆచరణలో ఉన్నాయని, వారు రూపొందించిన రామన్ ఎఫెక్ట్ నేటికి ఎన్నో సత్ఫలితాలిస్తుందని హర్షం వ్యక్తం చేస్తూ వారి మార్గదర్శకాలను తుచ తప్పకుండా ఆచరించి పాటించినట్లైతే అద్భుత ఫలితాలు సాధిస్తామని చెప్పడంలో ఎటువంటి అతిశయోక్తి లేదని చెప్పారు. పాఠశాలలో వార్షిక విద్యాప్రణాళికలో భాగంగా విద్యార్థులకు వారి ఆలోచనలను తెలుపుతున్నామని, కార్యరూపం దాల్చుతున్నామని చెప్పారు. అందులో భాగంగానే నేడు మన దేశంలో వారు కనుగొనట్టువంటి రామన్ఎ ఫెక్ట్ గుర్తించిన సందర్భంగా జరుపుకునేటువంటి జాతీయ వైజ్ఞానిక దినోత్సవంలో భాగంగా నేడు అల్ఫోర్స్ ఎడ్యూ ఎక్సెలెన్స్ అనే పేరుతో వైజ్ఞానిక ప్రదర్శనను చేపట్టడం జరిగినదని చెప్పారు. ఇందులో సుమారు 550 మంది విద్యార్థులు వివిధ ఆకర్షనీయమైన ఆలోచింప చేసే నమూనాలను రూపొందించి వీక్షకులకు సందర్శకులకు అత్యుత్తమంగా వర్ణించి చెప్పారు. మాడల్ ప్యాడి మండి, లైఫై, ఆటోమెటిక్ సోలార్ స్ట్రీట్ లైటింగ్ సిస్టమ్, ఎలక్ట్రోలైసిస్, కెమికల్ చమేలియన్, రేనో, కెమికల్ నేషనల్ ఫ్లాగ్, డ్రిఫ్ ఇరిగేషన్, స్టేజస్ ఆఫ్ ఫోటస్, కరోన వైరస్, ప్లాంట్ సెల్ ప్రత్యేకంగా విద్యార్థులు రూపొందించినటువంటి మ్యాజిక్ డోర్, రసాయనంతో ఆనందం అద్భుతం నమూనాలు చాలా ఆకర్షింపచేసాయి. విద్యార్థులు వివిధ ప్రదర్శనలతో వారి మేధస్సు ప్రదర్శించి సందర్శకుల మన్నలను పొందారు. సందర్శనకు వచ్చిన తల్లిదండ్రులు, విద్యార్థులు వర్ణించిన విధానాలకు ఆకర్షితులై అభినందిచారు. భవిష్యత్తో మరిన్ని అత్యుత్తమ నమూనాలు రూపొందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## మండలి ఎన్నికలకు ఏర్పాట్లు

**విశాఖపట్నం**

ఉత్తరాంధ్ర పట్టభద్రుల శాసనమండలి ఎన్నిక నిర్వహణకు విస్తృత ఏర్పాట్లు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ మల్లికార్జున తెలిపారు. సీపీ సీహెచ్.శ్రీకాంత్, ఎన్నికల పరిశీలకులు సిద్ధార్థ జైన్‌తో కలిసి కలెక్టరేట్‌లో సమావేశం అనంతరం మీడియాతో మాట్లాడుతూ ... ఆరు జిల్లాల పరిధిలో 331 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. శ్రీకాకుళం 59, విజయనగరం 72, పార్వతీపురం మన్యం 24, అల్లూరి సీతారామరాజు 15, విశాఖపట్నం 112, అనకాపల్లి జిల్లాలో 49 చొప్పున ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పోలింగ్ సిబ్బందికి ఫిబ్రవరి 28న, మార్చి 7 తేదీల్లో రెండు విడతలుగా శిక్షణ ఇస్తామన్నారు. ఈసీ ఆదేశాల మేరకు బీఎల్‌ఓల ఆధ్వర్యంలో ఓటరు స్లిప్పులు, పోలింగ్ కేంద్రాల సమాచారం ఓటర్లకు తెలియజేస్తామన్నారు. ఎన్నికల సామగ్రిని స్వర్ణభారతి ఇండోర్ స్టేడియంలో భద్రపర్చుతామని, అక్కడి నుంచే పోలింగ్ కేంద్రాలకు తరలిస్తామన్నారు. మార్చి 16న జరిగే ఓట్ల లెక్కింపునకు 28 టేబుల్స్ ఏర్పాటు చేస్తామని, ఒక్కో టేబుల్‌కు అధికారి ఇన్‌ఛార్జిగా ఉంటారన్నారు. నగర పోలీసు కమిషనర్ సీహెచ్.శ్రీకాంత్ మాట్లాడుతూ ఎన్నికల భద్రతకు 1162 మంది పోలీసులను వినియోగిస్తున్నామన్నారు. పోలింగ్ రోజున 840 మంది విధుల్లో ఉంటారని చెప్పారు. ఎన్నిక పూర్తయ్యాక స్వర్ణభారతి స్టేడియంలో ఏర్పాటు చేసే స్ట్రాంగ్ రూమ్ వద్ద పారామిలటరీ బలగాలతో భద్రత ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఓటర్లంతా నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.

## బాధితులపైనే కేసు నమోదు

**మదనపల్లె**

కన్నెమడుగు సర్పంచ్ శ్యామలమ్మ, వైసిపి నాయకుడు బాబురెడ్డి దళితులపై దాడి చేస్తే వారిపై పోలీసులు కేసు నమోదు చేయకుండా బాధితులపైనే అక్రమ కేసులు పెట్టడం ఎంత వరకు సమంజసమని ప్రజా సంఘాల నాయకులు శ్రీచందు, ఆనంద్ ప్రశ్నించారు. అన్నమయ్య జిల్లా మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట ప్రజా సంఘాల ఆద్వర్యంలో బాధితులకు న్యాయం చేయాలని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు ఆర్డీఓ మురళీకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాబురెడ్డి ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని కోరారు. దళితులపై దాడులు చేస్తే కేసులు నమోదు చేయాల్సింది పోయి వారిపైనే హత్యాయత్నం కేసు నమోదు చేయడం సమంజసం కాదన్నారు.

## కలెక్టరేట్ వద్ద మహిళ ఆత్మహత్యాయత్నం

**కాకినాడ**

కాకినాడ కలెక్టరేట్ కార్యాలయం పైకి ఎక్కి మహిళ ఆత్మహత్యాయత్నం చేసింది. కలకలం సృష్టించిన సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి. స్థానికంగా నివాసముంటున్న భార్యాభర్తలు కలెక్టరు కార్యాలయానికి వచ్చారు. వస్తూనే మహిళ కలెక్టరు కార్యాలయం పైభాగానికి చేరుకుని ఎక్కడా తమకు న్యాయం జరగడం లేదని తాను ఆత్మహత్య చేసుకుంటానని నిరసన వ్యక్తం చేస్తుండగా పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని మహిళను అనునయించి కిందికి దూకకుండా నివారించారు. క్రిందికి దించి సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. డిఆర్వో శ్రీధర్ రెడ్డి, జడ్పీ సీఈవో సత్యనారాయణ మహిళతో మాట్లాడి ఆమె సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈసందర్భంగా ఆమె భర్త రాంబాబు మాట్లాడుతూ రాజమండ్రి లో తమకు ఉన్న12.5 సెంట్ల భూమి అమ్మి పెడతానని ఓ న్యాయవాది నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి మోసం చేశారని, ఇందులో అక్కడి మాజీ కార్పొరేటర్ హస్తం ఉందని తెలిపారు. అలాగే తాము ఉంటున్న స్వగృహం నుండి కుట్రపూరితంగా తమను వెళ్లగొట్టారని అన్నారు. తమ ప్రాణాలకు రక్షణ లేదని గ్రహించి కాకినాడ కు మకాం మార్చామని, ఈ విషయమై అధికారులకు, పోలీసులకుపలుమార్లు ఫిర్యాదు చేసిన న్యాయం జరగలేదని,జీవితంపై విరక్తి చెంది తన భార్య ఆత్మహత్యాయత్నం చేసిందని తెలిపారు. అధికారులు స్పందించి తమకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. పోలీసులు ఎటువంటి కేసులు నమోదు చేయకుండా పంపించి వేశారు.

## ఐక్య రాజ్య సమితి సమావేశం లో యునైటెడ్ స్టేట్ ఆఫ్ కైలాస ప్రతినిధి

**జెనీవా**

ఐక్య రాజ్య సమితి లో మహిళా సాధికారతపై జరిగిన సమావేశంలో తన దేశం యునైటెడ్ స్టేట్ ఆఫ్ కైలాస ప్రతినిధి పాల్గొన్నారని నిత్యానంద పరమశివం ప్రకటించారు. నిర్ణయాలు చేసే వ్యవస్థల్లో మహిళలకు సమాన, సమ్మిళిత పాత్ర; ఆర్థిక, సాంఘిక, సాంస్కృతిక హక్కులు, సుస్థిర అభివృద్ధిపై సాధారణ వ్యాఖ్య అంశాలపై ఈ సమావేశం జరిగినట్లు తెలిపారు. యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ కైలాస ఎక్కడ ఉందో స్పష్టంగా తెలియడం లేదు. దీనికి ఐక్య రాజ్య సమితి గుర్తింపు ఉందా? లేదా? అనే అంశంపై కూడా స్పష్టత లేదు. ఇదొక కల్పిత దేశం. భారత దేశంలో తనపై వివిధ నేరాలపై దర్యాప్తు జరుగుతున్న నేపథ్యంలో నిత్యానంద అక్కడి నుంచి పారిపోయారు. నిత్యానంద ఇచ్చిన ట్వీట్లలో కైలాస అధిపతి సెయింట్ లూయిస్ మా సోనా కామత్, కైలాస ప్రతినిధులు జెనీవాలో ఫిజీ, కామెరూన్ దౌత్యవేత్తలు సమావేశమైనట్లు పేర్కొన్నారు.

# రైతులను నిలువునా దగా చేస్తున్న జగన్

**మచిలీపట్నం**

సీఎం జగన్ రైతులను నిలువునా దగా చేస్తున్నారని మాజీ మంత్రి కొల్లు రవీంద్ర విమర్శించారు. రైతుల భరోసా పేరుతో రైతులను నిలువునా ముంచేశారు. ఎన్నికల ముందు రైతులకు 15 వేలు ఇస్తామన్నారు. ఎన్నికల తరువాత 7500 ఇస్తున్నాడు, కేంద్ర ఇస్తున్న 6 వేలు కలుపుకొని 13500 ఇస్తున్నామని డబ్బా కొడుతున్నాడు. రైతు భరోసా పేరుతో జగన్ చెప్పేవన్నీ అబద్దాలే రైతులకు వేల కోట్ల సాయం చేశామంటూ ఇచ్చిన ప్రకటనలన్నీ మోసం, మాయ అని అన్నారు.

రైతుల ఆత్మ హత్యల్లో ఆంధ్ర ప్రదేశ్ 3 వ స్థానంలో వుంది. ఇప్పటివరకు 3 వేలమంది రైతులు ఆత్మ హత్యలకు పాల్పడ్డారు. ఎన్నికల ముందు ధరల స్థిరీకరణ నిధి అన్నాడు, ఎంత మందికి ఇచ్చాడు. ధాన్యం కొనుగోళ్లలో పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడుతున్నాడు. ధాన్యం కొనుగోళ్ల లో లేనిపోని షరతులు పెట్టి రైతులను రోడ్డు న పడేసాడు. ఏ పంటకు మద్దతు ధర లభించలేదు, ధాన్యం సేకరణకు 37 లక్షల టన్నులకు కుదించారు. జగన్ మరిన్ని అప్పుల కోసం మోటార్లకు, మీటర్లు పెట్టి రైతు మెడకు వురి బిగిస్తున్నారు. ఆక్వా రంగాన్ని నాశనం చేసాడు. ఎన్నికల ముందు యూనిట్ 1.50 పైసలకు ఇస్తానన్నాడు. అధికారంలోకి వచ్చిన తరువాత 5.50 పైసలు చేసాడు. ఆక్వా జోన్ లు అని రైతులను నిలువునా ముంచాడని అన్నారు.

వ్యవసాయంలో క్రాపు హాలిడే లాగ, ఆక్వా లో కూడా హాలిడే ప్రకటిస్తున్నారు. గత ప్రభుత్వంలో కరెంట్ బిల్ పది వేలు, ఇరవై వేలు వస్తుంటే ఇప్పుడు డెబ్బై వేలు, లక్ష వస్తుంది. రైతులు వడ్డీలు కట్టలేక ఆత్మ హత్యలకు పాల్పడుతున్నారు. ప్రశ్నిస్తున్న ప్రతిపక్షాలపై దాడులు చేస్తున్నారు, అక్రమ కేసులు పెడుతున్నారు. ఇప్పటికైనా రైతులకు ప్రభుత్వం మాయమాటలు కాకుండా నిజాయతీతో వారికీ మద్దతుగా నిలవాలని అన్నారు.

ప్రకటనలు కాకుండా రైతులకు చెల్లించాల్సిన బకాయిలు వెంటనే చెల్లించాలి. లేని పక్షంలో తెలుగుదేశం పార్టీ రైతుల పక్షాన పెద్ద ఎత్తున పోరాటం చేస్తుందని అన్నారు.

# అసెంబ్లీ సమావేశాల్లో రాజధాని బిల్లు

**విజయవాడ:**



ఏపీ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల నిర్వహణపై ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. అయితే సమావేశాలను మార్చి 14వ తేదీ నుంచి ప్రారంభించేందుకు సిద్ధమవుతోంది. అదేరోజు ఉభయసభలను ఉద్దేశించింగి గవర్నర్ ప్రసంగం ఉండనుంది. ఇక కీలకమైన బడ్జెట్ ను మార్చి 17వ తేదీన ప్రవేశపెట్టేందుకు సిద్ధమైనట్లు తెలుస్తోంది. మార్చి 15వ తేదీన గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చించడంతో పాటు సీఎం కూడా మాట్లాడే అకాశం ఉంది. అయితే ఆయా తేదీలపై ప్రభుత్వం నుంచి అధికారికంగా ప్రకటన రావాల్సి ఉంది. నిజానికి ఎమ్మెల్సీ ఎన్నికల పూర్తి అయిన తర్వాత అసెంబ్లీ సమావేశాలను నిర్వహించాలని ఏపీ సర్కార్ యోచించింది. ఎన్నికలతో సంబంధం లేకుండా... సభను నిర్వహించాలని ప్రాథమికంగా నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఇదే కాకుండా మార్చి 28, 29 తేదీల్లో విశాఖపట్నంలో జీ-20 సదస్సులు జరగనున్నాయి. వీటికంటే ముందే శాసనసభ సమావేశాలను కూడా పూర్తి చేయాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు సమాచారం. అంటే 27వ తేదీలోపే ముగిసే అవకాశం ఉంటుంది. ఈ సమావేశాలు అత్యంత ఆసక్తిని రేపుతున్నాయి. ఇందుకు కారణం లేకపోలేదు. తాను విశాఖకు షిఫ్ట్ అయిపోతానని.. త్వరలోనే ఇందుకు సంబంధించిన ప్రకటన ఉంటుందని సీఎం జగన్ కొద్దిరోజుల కిందట ప్రకటించారు. ఈ నేపథ్యంలో అసెంబ్లీ వేదికగా జగన్... కీలక ప్రకటన చేసే అవకాశం ఉందన్న చర్చ జోరుగా జరుగుతోంది. మరోవైపు 3 రాజధానుల అంశంపై సుప్రీంకోర్టులో విచారణ జరుగుతున్నందున ఆ పరిణామాల ఆధారంగా ముఖ్యమంత్రి ప్రకటన ఉండే ఛాన్స్ కూడా ఉంటుంది. ఇక వచ్చే నెల 13న ఎమ్మెల్సీ ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు ఎమ్మెల్యేలు, మంత్రులు అభ్యర్థుల గెలుపుపైనే పనిచేయాలని ముఖ్యమంత్రి జగన్ స్పష్టంగా ఆదేశించారు. వీరి గెలుపుతో మండలిలో వైసీపీ బలంగా భారీగా పెరగనుంది. మరోవైపు రాజధాని వికేంద్రీకరణ, సిఆర్‌డిఏ వ్యవహారంపై ఏపీ హైకోర్టు ఇచ్చిన తీర్పును సుప్రీం కోర్టులో సవాలు చేశారు. దానిపై విచారణ జరుగుతోంది. హైకోర్టు తీర్పుపై సుప్రీం కోర్టులో ఊరట దక్కుతుందని ఏపీ ప్రభుత్వం గంపెడాశలతో ఉంది. కోర్టు తీర్పు ప్రభుత్వానికి అనుకూలంగా వస్తే చట్టబద్దంగా విశాఖ వెళ్లాలనే ఆలోచన కూడా ప్రభుత్వంలో లేకపోలేదు. విమర్శలకు తావు లేకుండా న్యాయస్థానం అనుమతితోనే విశాఖ వెళుతున్నట్లు ప్రచారం చేసుకోవచ్చు. అదే సమయంలో శాసనసభతో పాటు, మండలిలో ప్రభుత్వం అనుకున్న బిల్లులను ప్రవేశపెట్టి నెగ్గించుకునే అవకాశం కూడా ఉంది.

# శాస్త్ర, సాంకేతిక రంగాల ద్వారానే దేశ అభివృద్ధి

**కాకినాడ**




శాస్త్ర, సాంకేతిక రంగాల అభివృద్ధి ద్వారానే దేశాభివృద్ధితో పాటు మానవాభివృద్ధి జరుగుతుందని పలువురు వక్తలు వ్యాఖ్యానించారు. మంగళవారం కాకినాడలోని ఇంద్రపాలెం వంతెన వద్ద ఉన్న ఐడియల్ కళాశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఐడియల్ కళాశాల, జన విజ్ఞాన వేదిక కాకినాడ శాఖల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సభకు కళాశాల ప్రిన్సిపాల్ టీ సత్యనారాయణ అధ్యక్షత వహించగా ఎన్వైట్టి శాస్త్రవేత్త డాక్టర్ వై శివప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరై సైన్స్ దినోత్సవ ప్రాముఖ్యతను, సైన్స్ తీరుతెన్నులను విద్యార్థులకు వివరించారు. గతంలో భారత దేశంలో అనేక పరిశోధనలు జరిగాయని ప్రస్తుత పరిస్థితుల్లో వెనకబాటు పట్టాయన్నారు. ప్రస్తుతం అమెరికా, రష్యా వంటి దేశాలతో పరిశోధన రంగంలో దేశం వెనకబడి ఉందన్నారు. సైన్స్ ఒక్కటే సాక్షాలతో సహా నిలబడుతుందన్నారు. ఎటువంటి మార్పుని దానికి కారణమైన విధానాన్ని సైన్స్ పూర్తి ఆధారాలతో నిరూపిస్తుందని చెప్పారు. మూఢనమ్మకాలను వ్యతిరేకించేది ఒక్క సైన్స్ మాత్రమేనన్నారు. యువత దేశ శాస్త్రవేత్త సర్ సివి రామన్ ఆశయాలను అలవర్చుకోవాలని శివప్రసాద్ కోరారు. జన విజ్ఞాన వేదిక రాష్ట్ర పాటర్న్ సభ్యుడు డాక్టర్ సిహెచ్ రవికుమార్ మాట్లాడుతూ నిరంతరం నాటి ఆదిమ సమాజం నుంచి నేటి నాగరికత వరకు సైన్స్ని మానవుడు వినియోగించుకుంటున్నడ న్నారు. సైన్స్ ద్వారానే ప్రజల్లో విజ్ఞానం పెరుగుతుందన్నారు. జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు డాక్టర్ సిహెచ్ స్టాలిన్ మాట్లాడుతూ ప్రశ్నించే తత్వాన్ని దాన్ని చెప్పే జవాబును సైన్సుకు మాత్రమే ఉందన్నారు. విద్యార్థులు శాస్త్రీయ దృక్పధాన కలిగి ఉండాలని సూచించారు. ఇంకా ఈ కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి పి చిరంజీవి కుమారి, జనవిజ్ఞాన వేదిక కాకినాడ శాఖ అధ్యక్షుడు కెఎంఎంఆర్ ప్రసాద్ తదితరులు ప్రసంగించారు అనంతరం నిర్వహించిన పోటీలలో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.

# తెలంగాణ ప్రభుత్వ మొదటి ప్రధాన్యత వ్యవసాయం

**తిరువనంతపురం**

కేరళ ప్రభుత్వ ఆధ్వర్యంలో తిరువనంతపురంలో జరుగుతున్న వైగా 2023 అంతర్జాతీయ సదస్సులో 'వ్యవసాయ ఉత్పత్తులకు విలువలు పెంపొందించడం' ) అనే అంశంపై జరిగిన చర్చలో రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పాల్గొన్నారు. మంత్రి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వ మొదటి ప్రాధాన్యత వ్యవసాయం. 65 లక్షల మంది రైతులు 51 శాతం భూ విస్తీర్ణంతో కోటీ 50 లక్షల ఎకరాలలో వ్యవసాయం చేస్తూ రాష్ట్ర స్థూల ఉత్పత్తికి 18.2 శాతం ఆదాయం సమకూరుస్తుండడం గర్వకారణమని అన్నారు.

ముఖ్యమంత్రి కేసీఆర్ వ్యవసాయ అనుకూల విధానాలే ఈ విజయానికి కారణం. ఆహారానికి ప్రత్యామ్నాయం లేదు. అందుకే వ్యవసాయానికి, వ్యవసాయ అనుకూల విధానాలకు తెలంగాణలో పెద్దపీట వేస్తున్నాం. గత తొమ్మిదేళ్లలో అనుసరించిన విధానాల మూలంగా తెలంగాణ వ్యవసాయ రంగాన్ని దేశంలో అగ్రభాగాన నిలిపామని అన్నారు.

గత తొమ్మిదేళ్లలో పెద్ద ఎత్తున రైతాంగం వ్యవసాయం వైపు దృష్టి మళ్లించడంతో వ్యవసాయ ఉత్పత్తులు గణనీయంగా పెరిగాయి. యువత కూడా వ్యవసాయాన్ని ఒక ఉపాధి రంగంగా ఎంచుకుని ఆకర్షితులవుతున్నారు. వ్యవసాయంలో విలువ ఆధారిత ఉత్పత్తులను పెంచడానికి వ్యవసాయ ఆధారిత స్టార్టప్ లను ప్రోత్సహిస్తున్నాం. వివిధ రాష్ట్రాలలో ఆయా వాతావరణ పరిస్థితులను బట్టి పండే పంటల ఆధారంగా దేశాన్ని క్రాప్ కాలనీలుగా విభజించాల్సిన ఆవశ్యకత ఉన్నది. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చాలంటే వ్యవసాయరంగం పట్ల కేంద్రంలోని ప్రభుత్వాల దృక్పధం మారాలి. వ్యవసాయ ఉత్పత్తులు పెంచడంతో పాటు ఉత్పత్తులకు విలువను జోడించి ఎగుమతుల వైపు దృష్టి సారించాల్సి ఉంది. దేశంలో అన్ని అనుకూల పరిస్థితులు ఉన్నా సాగు అనుకూల పరిస్థితులు లేని దేశాల నుండి వ్యవసాయ ఉత్పత్తులను దిగుమతి చేసుకునే దుస్థితి ఉండడం దురదృష్టకరం. వ్యవసాయ ఉత్పత్తులకు విలువను పెంచే ఆహారశుద్ది పరిశ్రమలు ఏర్పాటు చేయకపోవడం, పటిష్టమైన మార్కెటింగ్ వ్యవస్థను రూపొందించ లేకపోవడం శోచనీయమని అన్నారు. సుస్థిర వ్యవసాయం దిశగా, విలువ ఆధారిత వ్యవసాయ ఉత్పత్తులను పెంపొందించడానికి ఈ సదస్సు తగిన సూచనలు చేస్తుందని ఆశిస్తున్నాను వ్యవసాయ రంగ వృద్ది కోసం, ఉత్పత్తులకు విలువ కోసం కేరళ ప్రభుత్వం సదస్సు నిర్వహించడం అభినందనీయమని అన్నారు

# బ్రహ్మోత్సవాలకు నంద్యాల కూరగాయలు

**నంద్యాల**



నంద్యాల కూరగాయల మార్కెట్ నుంచి అహోబిలం లక్మీనరసింహ దేవస్థానం కు కూరగాయలు వితరణ చేసిన మార్కెట్ ప్రసాద్. అహోబిలం లో వార్షిక బ్రహ్మోత్సవాలు 25 నుంచి ఘనంగా జరుగుతున్నాయి. బ్రహ్మోత్సవాల్లో భక్తులకు దేవస్థానం వారు ఎగువ దిగువ అహోబిలాల యందు నిర్వహించే అన్న దాన కార్యక్రమానికి నంద్యాల పట్టణానికి చెందిన ప్రముఖ కూరగాయల వ్యాపారి మార్కెట్ ప్రసాద్ తన వంతుగా కూరగాయలు వితరణ చేశారు. అలాగే శ్రీ కాళహస్తి లో జరిగిన మహ శివరాత్రి రోజు జరిగిన అన్న దాన కార్యక్రమం కు 20 టన్నుల కూరగాయలు వితరణ చేశారు. మహనంది దేవస్థానంలో ప్రతి రోజూ జరిగే అన్నదాన కార్యక్రమానికి నిత్యం కూరగాయలు అందిస్తూ అందరి ప్రశంసలు పొందుతున్నారు. ఎదైనా దైవ కార్యక్రమాలకు కూరగాయలు తో పాటు ధనం కూడా దారాలంగా ఇస్తుంటారు.

# బైంసాలో ఆర్ఎస్ఎస్ (ర్యాలీ) మార్చ్ కు హైకోర్టు గ్రీన్ సిగ్నల్

**హైదరాబాద్**

: బైంసాలో ఆర్ఎస్ఎస్ మార్చి 5న తలపెట్టిన (ర్యాలీ) మార్చ్ కు హైకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. బైంసాలో నిర్వహించే ఆర్ఎస్ఎస్ మార్చ్‌కు కొన్ని షరతులతో కూడిన అనుమతినిచ్చింది. శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా ర్యాలీ నిర్వహించాలని ఆదేశించింది. 500 మంది మాత్రమే ర్యాలీలో పాల్గొనాలని సూచించింది. మసీదుకు 300 మీటర్ల దూరంలో ర్యాలీ నిర్వహించుకోవచ్చని స్పష్టం చేసింది. ఎటువంటి క్రిమినల్ హిస్టరీ లేనివారు మాత్రమే ర్యాలీలో పాల్గొనాలని ఆదేశించింది. మసీదు దగ్గర ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేయాలని, ర్యాలీలో పాల్గొనేవారు ఎటువంటి వివాదాస్పద వ్యాఖ్యలు చేయకూడదని సూచించింది. వివరాల్లోకి వెళితే.. భైంసాలో మార్చి 5న ఆర్ఎస్ఎస్ మార్చ్‌కి అనుమతినివ్వాలని హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. నగర శారీరకోత్సవం పేరుతో ర్యాలీకి ఆర్ఎస్ఎస్ ప్లాన్ చేసింది. ఇటీవల శివాజీ జయంతి నాడు చేద్దామనుకున్న ర్యాలీకి పోలీసులు అనుమతి నిరాకరించారు. దీంతో హైకోర్టులో అర్ఎస్ఎస్ పిటిషన్ వేసింది. మార్చి 5న ర్యాలీ చేసేందుకు పోలీసులు అనుమతించేలా ఆదేశాలు ఇవ్వాలని కోరింది. ఇప్పటికే ఖీూా ర్యాలీకి అనుమతి నిరాకరించిన బైంసా పోలీసులు ఇంటెలిజెన్స్ నివేదిక ఆధారంగా అనుమతి నిరాకరించినట్లు పోలీసులు హైకోర్టుకు తెలిపారు. ఇంటెలిజెన్స్ నివేదికను హైకోర్టుకు సమర్పించిన ప్రభుత్వ తరుపు న్యాయవాది.. రెండు సంవత్సరాల క్రితం బైంసాలో జరిగిన మత ఘర్షణలు వలన ప్రాణ నష్టం జరిగిందని కోర్టుకు వివరించారు. భైంసా అత్యంత సున్నిత, సమస్యాత్మక ప్రాంతమని ప్రభుత్వ తరపు న్యాయవాది తెలిపారు. మరోవైపు పిటిషనర్ తరపు న్యాయవాది తమ వాదనలు బలంగా వినిపించారు. టిప్పు సుల్తాన్ పుట్టినరోజు ర్యాలీకు సైతం పోలీసులు అనుమతి ఇచ్చిన భైంసా పోలీసులు, ర్యాలీకి అనుమతి నిరాకరించారని పిటిషనర్ తరపు న్యాయవాది తమ వాదనలు వినిపించారు. బైంసా భారత దేశంలోనే ఉందని, వెలుపల ప్రాంతం కాదని ర్యాలీకి అనుమతి ఇవ్వాలని వాదనలు వినిపించారు. వాద, ప్రతివాదనలు విన్న హైకోర్టు బైంసా మార్చ్‌కు షరతులతో కూడిన అనుమతినిచ్చింది.

# కుల మతాలకు అతీతంగా ఖిద్మత్ సొసైటి సేవలు

నంద్యాల




నంద్యాల పట్టణంలో మంగళవారం నాడు జరిగిన విలేకరుల సమావేశంలో బ్రాంచి మేనేజర్ మహమ్మద్ ఫయాజ్ మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా ఖిద్మత్ సొసైటీ సేవలు అందించాలని సంకల్పంతో ముందుకు పోతున్నామని తెలిపారు . పదవ విడత 3,20,000 రూ వడ్డీ రహిత రుణాలు అందచేసామని అన్నారు. నంద్యాలలో అయిదు నెలల క్రింద స్థాపించిన ఖిద్మత్ సొసైటి నేడు మరో యేడు మందికి 3,20,200 రూపాయలు వడ్డీ రహిత ఋణాలు పంపిణీ చేసామని తెలిపారు . బ్రాంచి మేనెజింగ్ కమిటి అధ్యక్షులు నవాజ్ ఖాన్ అద్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జమాత్ ఇస్లామి నంద్యాల శాఖ అధ్యక్షులు అబ్దుల్ సమద్, జమాత్ కార్యకర్తలు యూనుస్ , షఫీ, బ్రాంచ్ మేనేజర్ ముహమ్మద్ ఫయాజ్ , అకౌంటెంట్ నూరుల్ హఖ్ , ఫీల్డ్ అసిస్టెంట్ బద్రుజమ పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమద్ మాట్లాడుతూ నంద్యాల ఖిద్మత్ సొసైటీ స్థాపించిన అయిదు నెలల్లో డెబ్బై మందికి యిరవై ఐదు లక్షల ముప్పై నాలుగు వేల వడ్డీలేని రుణాలు పంపిణి చేయటం ప్రగతికి చిహ్నం అన్నారు. బ్రాంచి మేనెజింగ్ కమిటి అధ్యక్షులు నవాజ్ ఖాన్ మాట్లాడుతూ ఆరువందల ముప్పై మంది సభ్యులు ఉండటం సిబ్బంది పని తీరుకు నిదర్శనం అన్నారు. సొసైటీ పనితీరు సమిక్షకు ప్రతి శనివారం బీయంసి అధ్యక్షులు నవాజ్ ఖాన్ అద్యక్షతన సమావేశం అవుతుందని మేనేజర్ మహమ్మద్ ఫయాజ్ తెలిపారు.

# ఆర్ధిక సంక్షోభంలో పాకిస్తాన్

**లాహోర్ :**

అంతర్జాతీయ ద్రవ్య నిధి నుంచి అప్పులు తీసుకోవడంలో పాకిస్థాన్‌ది అందెవేసిన చేయి! మళ్లీ మళ్లీ బిక్ష పాత్ర పట్టుకొని వారి దగ్గర చేయి చాచడమంటే ఎంతో ఇష్టం! ప్రస్తుతం 23 ఐఎంఎఫ్ ప్రోగ్రాములు నడుస్తున్నాయంటే దాయాది పరిస్థితిని అర్థం చేసుకోవచ్చు. గడిచిన 75 ఏళ్లలో ఆ దేశం ఏకంగా 23 సార్లు ఐఎంఎఫ్ వద్ద బెయిల్‌ఔట్‌కు వెళ్లడం గమనార్హం. 21 ప్రోగ్రాములతో అర్జెంటీనా రెండో స్థానంలో ఉంది.'నిజాయతీగా చెప్పాలంటే మేం అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థకు విశ్వాసమైన కస్టమర్లం' అని స్టేట్ బ్యాంక్ ఆఫ్ పాకిస్థాన్ మాజీ డిప్యూటీ గవర్నర్ ముర్తజా సయ్యద్ అంటున్నారు. 'ఇందుకు విరుద్ధంగా మా దాయాది భారత్ ఐఎంఎఫ్ వద్దకు ఏడుసార్లే వెళ్లింది. 1991లో పీవీ నరసింహారావ్, మన్మోహన్‌సింగ్ ఆర్థిక సంస్కరణలు చేపట్టాక వారి ముఖమే చూడలేదు' అని జియో న్యూస్ రిపోర్టు చేసింది. తమ దేశం మాత్రం 75 ఏళ్లలో 23 సార్లు వెళ్లిందని విమర్శించింది.'నేడు పాకిస్థాన్ వద్ద 3 బిలియన్ డాలర్ల విదేశీ మారక ద్రవ్యమే ఉంది. చరిత్రలో ఎప్పుడూ మా రిజర్వు 21 బిలియన్ డాలర్లను అధిగమించలేదు. బంగ్లాదేశ్ వద్ద 35 బిలియన్ డాలర్లు ఉన్నాయి. భారత్ వద్ద 600 బిలియన్ డాలర్లు, చైనా వద్ద 4 లక్షల డాలర్లు ఉన్నాయి. 1990 నుంచి పాక్ 11 సార్లు ఐఎంఎఫ్ వద్ద అప్పు తీసుకోగా బంగ్లాదేశ్ 3 సార్లు తీసుకుంది. భారత్, చైనా అస్సలు తీసుకోలేదు' అని సయ్యద్ పేర్కొన్నారు. ప్రస్తుతం పాకిస్తాన్ ఆర్థిక సంక్షోభంలో కొట్టు మిట్టాడుతోంది. ఎన్నిడూ లేని విధంగా దివాలా అంచున నిలిచింది. రక్షించాలని ఐఎంఎఫ్‌కు విజ్ఞప్తి చేస్తోంది. కొన్ని నెలలుగా అక్కడ ధరలు ఆకాశాన్ని అంటాయి. వరదలతో పంటలు నష్టపోవడం, విదేశీ మారక నిల్వలు అడుగంటడం, రష్యా-ఉక్రెయిన్ యుద్ధంతో ధరలు పెరగడం, ఇప్పటికే చెల్లించాల్సిన అప్పుల్ని చెల్లించకపోవడంతో ఏ ఆదేశమూ ఆదుకోవడం లేదు. ఇప్పటికే దాయాది ఎన్నోసార్లు ఆర్థిక సంక్షోభాలను ఎదుర్కొంది. రానురాను ఇవి మరింత ఘోరంగా ఉంటున్నాయి. పైగా ఈ ఏడాది రాజకీయ అనిశ్చితి నెలకొంది. 2025లోపు పాకిస్థాన్ 73 బిలియన్ డాలర్ల అప్పులు తీర్చాలి. అది జరిగే పని కాదు. ఐఎంఎఫ్ బెయిల్ ఔట్ చేసినా మళ్లీ రుణాలను పునర్ వ్యవస్థీకరించాల్సి ఉంటుంది. అయితే ఈజిప్టు, శ్రీలంకతో పోలిస్తే కాస్త సులభంగానే రీస్ట్రక్చర్ చేయొచ్చని నిపుణులు అంటున్నారు. పాకిస్థాన్ ఆర్థిక సంక్షోభం అక్కడి హెల్త్‌కేర్ రంగాన్నీ దెబ్బ తీసింది. ఆసుపత్రుల్లో ఉన్న రోగులకు అత్యవసర మందులు అందించలేక ఇబ్బందులు పడుతోంది ప్రభుత్వం. ఫారెక్స్ నిల్వలు నిండుకుంటున్నాయి. ఫలితంగా వేరే దేశాల నుంచి మందులు దిగుమతి చేసుకునే పరిస్థితి కూడా లేకుండా పోయింది. దేశీయంగా తయారు చేయాలన్నా కూడా అందుబాటులో లేవు. ప్రస్తుతానికి దేశీయంగా మందులు తయారు చేస్తున్న కంపెనీలు కూడా పెద్ద మొత్తంలో ఉత్పత్తి చేయడం లేదు. సర్జరీలు చేయొద్దంటూ వైద్యులకు అల్టిమేటం జారీ చేసింది పాక్ సర్కార్. అత్యవసర సర్జరీలకు అవసరమైన అనస్తీషియా మరో రెండు వారాలకు సరిపడ మాత్రమే ఉంది.

ప్రజా తపన
prajathapana.com
News that matters

# శ్రీవిష్ణు, 'సామజవరగమన' గ్లింప్స్ విడుదల



హీరో శ్రీవిష్ణు మొదటి నుంచి విభిన్నమైన జోనర్‌లతో అలరిస్తూవున్నారు. అయితే శ్రీవిష్ణు బిగ్గెస్ట్ స్ట్రెంత్ కామెడీ. చాలా కాలం తర్వాత వివాహ భోజనంబు ఫేమ్ రామ్ అబ్బరాజు దర్శకత్వంలో 'సామజవరగమన' అనే హోల్సమ్ ఎంటర్‌టైనర్ చేస్తున్నారు శ్రీవిష్ణు. అనిల్ సుంకర సగర్వంగా సమర్పిస్తున్న ఈ చిత్రాన్ని ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్‌తో కలిసి హాస్య మూవీస్ బ్యానర్‌పై రాజేష్ దండా నిర్మిస్తున్నారు. ఈ సినిమాలో శ్రీవిష్ణుకు జోడిగా రెబా మోనికా జాన్ నటిస్తోంది.

శ్రీవిష్ణుకి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ, సామజవరగమన మేకర్స్ ఒక గ్లింప్స్ ని విడుదల చేశారు. వీడియో ఆహ్లాదకరమైన సంగీతంతో ప్రారంభమౌతుంది. తన గర్ల్ ఫ్రండ్ వివాహం చేసుకోవాలని సిద్ధపడిన శ్రీవిష్ణుకు ఒక సమస్య ఎదురౌతుంది. సామజవరగమన యూనిక్ కాన్సెప్ట్‌తో కూడిన పూర్తి ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ అని గ్లింప్స్ గ్యారెంటీ ఇస్తోంది. శ్రీవిష్ణు కామిక్ టైమింగ్ చాలా బాగుంది. చాలా మంది కమెడియన్స్ ఉండటం వల్ల సినిమాలో తగినంత ఎంటర్‌టైన్‌మెంట్ ఉంటుందని భరోసా ఇస్తోంది. రామ్ అబ్బరాజు మరో ఇంట్రెస్టింగ్ ప్రాజెక్ట్‌తో ముందుకు వచ్చారు. రాంరెడ్డి కెమెరా పనితనం అద్భుతంగా వుంది. గోపీ సుందర్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్ ఫన్ పార్ట్ ని ఎలివేట్ చేసింది. భాను బోగవరపు కథను అందించగా, నందు సవిరిగాన సంభాషణలు రాశారు. దర్శకుడు రామ్ అబ్బరాజు స్వయంగా ఈ చిత్రానికి స్క్రీన్‌ప్లే రాశారు. ప్రతిభావంతులైన సాంకేతిక నిపుణుల బృందం ఈ చిత్రానికి పని చేస్తున్నారు. ఛోటా కె ప్రసాద్ ఎడిటర్ గా, బ్రహ్మ కడలి ఆర్ట్ డైరెక్టర్ గా పని చేస్తున్నారు. షూటింగ్ చివరి దశలో ఉన్న ఈ సినిమా ఈ ఏడాది వేసవిలో విడుదల కానుంది. తారాగణం: శ్రీ విష్ణు, రెబా మోనికా జాన్, నరేష్, సుదర్శన్, శ్రీకాంత్ అయ్యంగార్, వెన్నెల కిషోర్, రఘు బాబు, రాజీవ్ కనకాల, దేవి ప్రసాద్, ప్రియ తదితరులు.

# మంగళవారం' టైటిల్ కాన్సెప్ట్ పోస్టర్ విడుదల



'ఆర్ఎక్స్ 100'తో తెలుగులో కొత్త ట్రెండుకు శ్రీకారం చుట్టిన దర్శకుడు అజయ్ భూపతి. ప్రస్తుతం ఆయన దర్శకత్వంలో రూపొందుతున్న సినిమా 'మంగళవారం'. ముద్ర మీడియా వర్క్స్ పతాకంపై స్వాతి గునుపాటి, సురేష్ వర్మ .ఎం, 'ఎ' క్రియేటివ్ వర్క్స్ పతాకంపై అజయ్ భూపతి సంయుక్తంగా నిర్మిస్తున్నారు. నిర్మాతగా అజయ్ భూపతి తొలి చిత్రమిది. దీంతో ఆయన ప్రొడక్షన్ హౌస్ స్టార్ట్ చేశారు. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లోరూపొందుతున్న చిత్రమిది. ఈ రోజు టైటిల్ వెల్లడించడంతో పాటు కాన్సెప్ట్ పోస్టర్ విడుదల చేశారు.

ఈ సందర్భంగా దర్శకుడు అజయ్ భూపతి మాట్లాడుతూ "కాన్సెప్ట్ బేస్డ్ చిత్రమిది. ఇప్పటి వరకు ఇండియాలో ఎవరూ ప్రయత్నించనటువంటి కొత్త జానర్ సినిమా. 'మంగళవారం' టైటిల్ ఎందుకు పెట్టామనేది సినిమా చూస్తే తెలుస్తుంది. సినిమాలో 30 పాత్రలు ఉన్నాయి. ప్రతి పాత్రకూ కథలో ప్రాముఖ్యం ఉంటుంది. ప్రతిదీ ఇంపార్టెంట్ క్యారెక్టరే" అని అన్నారు.

నిర్మాతలు స్వాతి గునుపాటి, సురేష్ వర్మ .ఎం మాట్లాడుతూ "మాది పాన్ ఇండియా సినిమా కాదు, సౌత్ ఇండియన్ సినిమా. 'ఆర్ఎక్స్ 100'తో అజయ్ భూపతి ఆడియన్స్‌ను ఎలా సర్‌ప్రైజ్ చేశారో, ఈ సినిమాతోనూ అదే విధంగా సర్‌ప్రైజ్ చేస్తారు. కాన్సెప్ట్ ఛ కంటెంట్ అంత స్ట్రాంగ్‌గా ఉంటాయి. 'కాంతార' ఫేమ్ అజనీష్ లోక్‌నాథ్ సంగీతం అందిస్తున్నారు. చిత్రీకరణ ఇటీవల ప్రారంభించాం. నటీనటుల వివరాలు త్వరలో వెల్లడిస్తాం" అని చెప్పారు.

ఈ చిత్రానికి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: సాయికుమార్ యాదవిల్లి, ఆర్ట్ : రఘు కులకర్ణి, సౌండ్ డిజైనర్ ఛ ఆడియోగ్రఫీ : 'నేషనల్ అవార్డ్ విన్నర్' రాజా కృష్ణన్, సినిమాటోగ్రఫీ : దాశరథి శివేంద్ర, మ్యూజిక్ : 'కాంతార' ఫేమ్ బి. అజనీష్ లోక్‌నాథ్, కథ - స్క్రీన్ ప్లే - దర్శకత్వం : అజయ్ భూపతి.

# హీరో పూరి ఆకాశ్ విడుదల చేసిన రిలీజ్ డేట్ పోస్టర్ !!!



ఉష శ్రీ సమర్పణలో శ్రీ దత్తాత్రేయ క్రియేషన్స్ బ్యానర్ పై నిర్మించబడిన చిత్రం మిస్టర్ కళ్యాణ్. ఫ్యామిలీ, లవ్ అండ్ యూత్ ఫుల్ ఎంటర్టైనర్ గా తెరకెక్కిన ఈ చిత్రంలో మాన్యం కృష్ణ, అర్చన, హీరో హీరోయిన్ గా నటించారు. ఈ సినిమాతో పండు దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. నిర్మాత సుబ్బారెడ్డి ఖర్చుకు ఎక్కడా వెనకాడకుండా ఈ సినిమాను నిర్మించారు.

మిస్టర్ కళ్యాణ్ విడుదల తేదీని నటుడు ఆకాశ్ పూరి విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆకాశ్ పూరి మాట్లాడుతూ... మార్చి 10న విడుదల కాబోతున్న మిస్టర్ కళ్యాణ్ సినిమా విజయం సాధించాలి, అలాగే నిర్మాత ఎన్వీ సుబ్బారెడ్డి గారికి దర్శకుడు పండు కు ఇతర నటీనటులకు ఈ సినిమా మంచి పేరును తెచ్చిపెట్టాలని కోరుకుంటున్నాను అన్నారు.

అమ్మాయిలు మరియు మహిళలు తప్పకుండా ఈ సినిమా చూడాలి, ముఖ్యంగా వారికి కనెక్ట్ అయ్యే అనేక అంశాలు ఈ సినిమాలో ఉన్నాయని చిత్ర యూనిట్ తెలిపింది.

సప్తగిరి, ధనరాజ్, తాగుబోతు రమేష్ ఈ సినిమాలో ముఖ్య పాత్రల్లో నటించారు. ఈ సినిమా చిత్రీకరణ వైజాగ్ మరియు హైదరాబాద్ ప్రాంతాల్లో జరిగింది. ఒక ప్రత్యేక సాంగ్ కోసం లడక్ లోని అందమైన లొకేషన్స్ లో షూట్ చెయ్యడం జరిగింది.

నటీనటులు: మాన్యం కృష్ణ, అర్చన, రాజ్ వర, సప్తగిరి, తాగుబోతు రమేష్, ధనరాజ్ తదితరులు.







Printed, Published & Owned by K.Umadevi And Printed at Varadhi Publications,D.No:5-1-24/66 Lakshmipuram, Hindupur-515201,Sri Satya Sai District, Andhrapradesh.Published at D.No:5-1-24/66 Lakshmipuram, Hindupur-515201,Sri Satya Sai District, Andhrapradesh. EDITOR :K.Umadevi ,
e mail ID : b.nagaseshu47@gmail.com cell No:9985509053 RNI/APTEL/2021/80950